**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:242 | మంగళవారం మార్చి 31, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ



- ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన
- నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది
- వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం
- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర
- దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బిజెపి లక్ష్మణ రాజీనామా చేయాలి
- కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు.. పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు. పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు.

2లో

విశాఖ యువతి

## మౌనిక హత్య

**ఒళ్లు గగుర్పొడిచే నిజాలు**

మౌనికను కిరాతకంగా చంపేసి..
రక్తపు వాసన రాకుండా సెంటు కొట్టి..



2లో..

## సహజీవన జంటలకు కుటుంబ హోదా:

**జనగణనపై కేంద్రం**



2లో..

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !



2లో



## ఏపీ, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఎప్పుడంటే?

- తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.




తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏప్రిల్ రెండో వారం లోగా ఈ ఫలితాలను ప్రకటించే దిశగా రంగం సిద్ధం చేస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికే పరీక్షలు పూర్తయి మూల్యాంకనం మొదలు కాగా.. ఏపీలో ప్రధాన పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ నేపథ్యంలో మార్చి 21 నుంచి ఏపీలో జవాబుపత్రాల మూల్యాకనం మొదలుకానున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు కార్యదర్శి రంజిత్ బాషా తెలిపారు.

2లో..

## చివరి ధాన్యం గింజ వరకు కొంటాం



- 8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు
- కోవూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం
- ఎమ్మెల్యే ప్రశాంతితో కలిసి పరిశీలించిన మంత్రి నాదెండ్ల

చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం అమ్మిన ఎనిమిది గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూస్తున్నామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలోనూ రైతులు.. డబ్బులు వేగంగా పడుతున్నాయని చెప్పడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కల్లాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు.

2లో..




ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు.

2లో..

## ఆళ్లకు హైకోర్టులో చుక్కెదురు



**మూడు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు**

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని, విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు కేసును బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ నేత పిటిషన్ వేశారు.

2లో..

## గంజాయి కేసులలో నిందితుడిపై పీడీయాక్ట్ నమోదు చేసిన బూర్గంపాడు పోలీసులు

**జనసముద్రం న్యూస్ మార్చి:30**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన షేక్ మున్వర్ తా/శీ షఫీ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నందుకు 2024 2025 సంవత్సరాలలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ నందు రెండు (02) కేసులు 2024 లో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు (01) కేసు 2024లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో (01) కేసు నమోదు చేయడం జరిగింది చివరిగా 2025 ఏప్రిల్ నెలలో దుండిగల్ పిఎస్ లో 98 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ దొరకగాఅక్కడ కూడా కేసు నమోదు చేయడం జరిగింది ఈ ఐదు కేసులలో షేక్ మున్వర్ మొత్తం 287 కేజీల గంజాయిను సరఫరా చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నందున అతనిపైౌ్రా× చీణూౌా౦ాష్ (పీడియాక్ట్) కొరకు పాల్వంచ డిఎస్పీ ఆర్ సతీష్ కుమార్ సూచనలతో సీఐ కే సతీష్ ప్రతిపాదించగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో ప్రతిపాదిత ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి సీఐడి అడిషనల్ డీజీపి చారు సిన్హా ఐపిఎస్ 16.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ (నిర్భంద ఉత్తర్వులు) ను జారీ చేయగా 18.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ ప్రతులను షేక్ మున్వర్ కు అందజేసి చేసి అతనిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది

17.03.2026 తేదీన అడ్వైజరీ బోర్డు (సలహా మండలి) షేక్ మున్వర్ పై వచ్చిన నిర్భంద ఉత్తర్వులపై విచారణ జరిపి భౌతిక సాంకేతిక ఆధారాలను పరిశీలించి ౌ్రా× చీణూౌా (ూణ యాక్ట్) యాక్ట్ ను సమర్థిస్తూ సంవత్సర కాలం చర్లపల్లి జైల్లో నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపించే గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను సేవించినా సరఫరా(రవాణా) చేయడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడియాక్ట్ లను నమోదు చేయడం జరుగుతుందని సీఐ సతీష్ తెలిపారు అంతేకాకుండా పట్టుబడిన నిందితులు గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా కోర్టు ఉత్తర్వులతో జప్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు

## ఆశా వర్కర్ల జీతాల సమస్యలపై నిరసన కార్యక్రమం.



**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 30.**

చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు సకాలంలో వేతనాలు అందడం లేదని పినపాక మండల వ్యాప్తంగా పనిచేసే ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మాట్లాడారు. ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్దిరోజులుగా కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నిరసన తెలియజేస్తున్నామన్నారు తమపై అనవసర నిర్బంధాలు విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆశా వర్కర్లు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పినపాక మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను మోసం చేసిన నిందితుడి అరెస్ట్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 30**



మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎనిమిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి లోబరుచుకున్న నిందితుణ్ణి మహబూబాబాద్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం నిందితుడు చోరగుడి జోసెఫ్ తండ్రి పేరు దేవపాల్, వయస్సు: 23 సం.లు, వృత్తి: ప్రైవేట్ జాబ్ గ్రామం గోవిందరావు పేట మండలం, ములుగు జిల్లా అనునతడు మహబూబాబాద్ కి వచ్చినప్పుడు బస్టాండ్ లో మైనర్ బాలికను పరిచయం చేసుకుని, ఫోన్ మాట్లాడుతూ ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి శరీరకంగా లోబరుచుకొన్న విషయమై బాలిక తల్లికి తెలియపర్చగా బాలిక తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి, ఆదివారం నిందితున్ని అదుపులోకి తీసుకుని అతనిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినామని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

## ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి

పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని
మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

మొదటిపేజీ తరువాయి

**కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్**

**ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి**

**వట్టినాగులపల్లిలో బాధితులకు కెటిఆర్ పరామర్శ**

**అండగా ఉంటామని హామీ**

హైదరాబాద్,: సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు..

## ఆళ్లకు హైకోర్టులో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి

అలాగే ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు. ఈ పిటిషన్లంటిపై హైకోర్టులో విచారణ జరిగింది. దాదాపు మూడు వారాల పాటు విచారణ జరిగిన అనంతరం సోమవారం ఉదయం ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ వ్యాజ్యాలన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే వ్యాజ్యాల విచారణార్హతపై కూడా ఇటీవల న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇలాంటి పిటిషన్లకు విచారణార్హత లేదని సిద్దార్థ లూథ్రా వాదించారు. ఈ వాదనలు పరిగణలోకి తీసుకున్న ఏపీ హైకోర్టు.. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదంటూ వేర్వేరుగా దాఖలు చేసిన మూడు పిటిషన్లను డిస్మిస్ చేసింది.

## విశాఖ యువతి మౌనిక హత్య

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: విశాఖపట్నంలోని ఎల్.వి.నగర్‌లో దారుణ హత్యకు గురైన యువతి మౌనిక (29) కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ప్రాథమిక విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాక్‌డౌన్ సమయంలో నిందితుడు చింతాడ రవీంద్రకు డేటింగ్ యాప్‌లో మౌనిక పరిచయమైనట్లు తెలిసింది. ఆమెకు రూ.3.50లక్షల ఇచ్చినట్లు రవీంద్ర తెలిపాడు. డబ్బు కోసం మౌనిక వేధించేదని.. హింస భరించలేకే ఆమెను హతమార్చినట్లు పోలీసులకు చెప్పాడు.

ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్.వి.నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌కు మౌనికను రవీంద్ర పిలిచాడు. అక్కడికి వచ్చిన కాసేపటికే వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఆ తర్వాత ఆమెను రవీంద్ర కిరాతకంగా హతమార్చాడు. హత్యకు ముందే గాజువాకలో కత్తులు కొనుగోలు చేశాడు. మౌనికను చంపిన తర్వాత రక్తపు మరకలు కడిగేశాడు. రక్తపు వాసన రాకుండా ఇంట్లో సెంటు కొట్టాడు. శరీర భాగాలను ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో పెట్టాడు. తల, ఆమె ఫోన్‌ను దారపాలెం తోటల్లో తగులబెట్టాడు. అనంతరం స్నేహితుడికి ఫోన్ చేసి హత్య విషయాన్ని చెప్పాడు. స్నేహితుడు హెచ్చరించడంతో గాజువాక పోలీసులకు రవీంద్ర లొంగిపోయాడు.

## నర్సీపట్నంలో గ్యాస్ కొరత లేకుండా చర్యలు:

మొదటిపేజీ తరువాయి

వంట గ్యాస్ కోసం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జాతరకు సుమారు లక్ష మంది భక్తులు తరలివస్తారని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో గ్యాస్ అవసరాలను గుర్తించి అధికారులతో మాట్లాడి ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు సుమారు 4,500 గ్యాస్ సిలిండర్లను నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోకి తెప్పించామని, మరో 2,000 సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రజలకు గ్యాస్ సమస్య ఉంటే నేరుగా ఎమ్మార్వోను కలిసి పరిష్కరించుకోవచ్చన్నారు.

## సహజీవన జంటలకు కుటుంబ హోదా:

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా జనగణనకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు సంబంధించిన నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఈసారి సహజీవన జంటలకు కుటుంబ హోదా ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. చాలాకాలంగా కలిసి ఉంటున్న వారిని ఇకపై ఒకే కుటుంబంగా గుర్తించాలని నిర్ణయం తీసుకున్నట్టు తాజాగా వెల్లడించింది. ఈమేరకు జనగణన ప్రక్రియ వివరాలను రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ సోమవారం మీడియాకు వివరించారు.

ప్రస్తుతం జరగనుంది 16వ జనగణన. ఈ ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. రెండు దశల్లో దీన్ని చేపట్టనున్నారు. తొలిదశలో భాగంగా గృహ గణన చేపట్టనున్నారు. మొబైల్ యాప్ ద్వారా అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల వివరాలు సేకరించనున్నారు. రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుంది. దీన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించనున్నారు. ఇంతకుముందెప్పుడూ లేనివిధంగా తొలిసారి స్వయంగా వివరాల నమోదుకు కేంద్రం ఈసారి అవకాశం కల్పించింది. జనగణన కోసం 33 ప్రశ్నలతో ఓ ప్రశ్నావళిని రూపొందించారు.

ఇంటి యజమాని, అతని వ్యక్తిగత వివరాలు, కులం, కమ్యూనిటీకి సంబంధించిన వివరాలను ఇవ్వాల్సిఉంటుంది. ఇంట్లో ఉండే వారి సంఖ్య, వారి వయసు వంటి వివరాలను అధికారులు నమోదు చేసుకుంటారు. ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, బైక్, కారు, జీపు, వ్యాన్), గృహోపకరణాలు (రేడియో, టీవీ) వంటి వస్తువుల యాజమాన్యం గురించి ప్రజలను అడుగుతారు. తృణధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, మరుగుదొడ్ల వాడకం, వంటగది సౌకర్యాలు, వంటకు వినియోగించే ఇంధనం వివరాలు సేకరిస్తారు. ఈ వివరాలన్నీ అత్యంత గోప్యంగా ఉంటాయని రిజిస్ట్రార్ జనరల్ వెల్లడించారు. మన దేశంలో సాధారణంగా పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తారు. ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణనకు ఆటంకం ఏర్పడింది.

## ఏపీ, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఎప్పుడంటే?

మొదటిపేజీ తరువాయి

గేట్ ఫలితాలు విడుదల.. రిజల్ట్స్ కోసం క్లిక్ చేయండి

మరోవైపు, తెలంగాణలో ఇంటర్ పరీక్షా ఫలితాలను ఏప్రిల్ 10లోపు విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. వీలైతే ఏప్రిల్ 6నే విడుదల చేయాలని భావిస్తున్నారు. జూన్ 1 నుంచి జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం కానున్నందున ఫెయిలైన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించి మే 31 నాటికి ఫలితాలు ఇవ్వాలని నిర్దేశించుకున్నారు. ఈ క్రమంలో మార్చి 15 నుంచే మూల్యాంకనం ప్రక్రియను ప్రారంభించి ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

## చివరి ధాన్యం గింజ వరకు కొంటాం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా నుంచి ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని, రైతులను నిలువునా ముంచేశారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్పటి నేతలు గోల్‌మాల్ చేసి రూ.82 కోట్ల మేర అవినీతి చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు వ్యవస్థలను క్రమబద్ధీకరిస్తున్నామని చెప్పారు. గత ఏడాది 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ మార్చి:30**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని



పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు

ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు

కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ వహాబ్ అశ్వరావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 911/33లో 5.00 గుంటల రిజిస్టర్ భూమి తన పేరున ఉన్నప్పటికీ ఆర్ఎస్ఆర్ (=ూ=) సమస్య కారణంగా పట్టాదారు పాస్‌పుస్తకం అందలేదని తెలిపారు తన పేరున పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూభారతి విభాగానికి ఎండార్స్ చేశారు టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన ఆంగోతు సంతులాల్ సర్వే నంబర్ 239/282లో వ్యవసాయ భూమి ఉన్నదని గతంలో ఇంద్రజల ప్రభ పథకం కింద బోరు మరియు విద్యుత్ మంజూరు అయినప్పటికీ, మోటార్ మీటర్‌కు సర్వీస్ నంబర్ ఇవ్వలేదని తెలిపారు తన విద్యుత్ కనెక్షన్ కొనసాగించేలా సర్వీస్ నంబర్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు అల్లపల్లి మండలం చెలగట్టు గ్రామానికి చెందిన కొమరం సారమ్మ తన భర్త మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని పీజీ (ఎంఏ) వరకు చదువుకున్న తన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కు ఎండార్స్ చేశారు కొత్తగూడెం మేదరబస్తీ 53వ డివిజన్‌కు చెందిన శ్రీనివాస్ గత ఎనిమిదేళ్లుగా తమ ఇంటికి కిన్నెరసాని మంచినీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ నీటి బిల్లులు విధిస్తున్నారని తెలిపారు నీటి బిల్లులను రద్దు చేసి కొత్త కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎండార్స్ చేశారు పినపాక ఏడుళ్ల బయ్యారం జానంపేట మరియు టి కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు రంజాన్ బక్రీద్ పర్వదినాలలో సామూహిక నమాజ్ నిర్వహించేందుకు తగిన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఈద్గా స్థలం కేటాయించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి పినపాక తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు

## రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ మార్చి:30**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు సోమవారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం సౌకర్యాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు ఆరోగ్య కేంద్రంలోని లాబరేటరీలో నిర్వహిస్తున్న పరీక్షా విధానాన్ని పరిశీలించి పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి అవసరమైన అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు



ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు రక్త పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు అందుబాటులో ఉన్న టీకాల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు అత్యవసర సేవల స్థితిగతులు అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా ఆరా తీశారురోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ కుక్క కాటుకు గురైన ఒక బాలుడిని పరామర్శించి అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సమర్థవంతమైన మరియు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ తనిఖీ లో మెడికల్ ఆఫీసర్ స్వప్న టిపిఎమ్ఓ ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడగింపు -- ఏప్రిల్ 2 వరకు అవకాశం

### ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్. విజయకుమార్

**ఎల్కతుర్తి మార్చి 30 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్. విజయకుమార్ తెలిపారు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, హైదరాబాద్ ద్వారా 2025-26 ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద వివిధ ఆర్థిక సహాయ పథకాల కోసం దరఖాస్తుల గడువును పొడగించినట్లు వెల్లడించారు.ముందుగా నిర్ణయించిన గడువు 24.03.2026 కాగా, దీనిని ఇప్పుడు 02.04.2026 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంఘం చైర్మన్ ప్రకటించారు.ఈ పథకాల కింద బ్యాంకు అనుసంధానంతో:

రవాణా రంగంలో ఈవీ టూ వీలర్, ఈవీ త్రీ వీలర్ వాహనాలు

వ్యవసాయ పథకాల కింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు.




**అర్హతలు:**

వ్యవసాయేతర పథకాలు: 21--50 సంవత్సరాలు

వ్యవసాయ పథకాలు: 21--60 సంవత్సరాలు

వార్షిక ఆదాయం:

గ్రామీణ ప్రాంతం: రూ. 1,50,000 లోపుపట్టణ ప్రాంతం: రూ. 2,00,000 లోపుసోలార్ పంప్ సెట్లకు కనీసం 2 ఎకరాల భూమి ఉండాలిప్రాధాన్యత: జొమాటో, స్విగ్గీ, రాపిడో వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ కార్మికులకు ఈవీ వాహనాల పథకంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**అవసరమైన పత్రాలు:**

ఆధార్ కార్డు

రేషన్ కార్డు

కుల ఒ ఆదాయ ధృవీకరణ పత్రాలు (మీసేవ)

డ్రైవింగ్ లైసెన్స్

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో

దివ్యాంగులైతే సదరం సర్టిఫికేట్

దరఖాస్తు విధానం: అర్హులైన అభ్యర్థులు 02.04.2026 లోపు

ఆన్లైన్ ద్వారా:tsobmms.cgg.gov.in

లేదా సమీప మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులుసూచించారు.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పేదల పాలిటి పెన్నిధి... సీఎం సహాయ నిధి

### ---ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల పరిధిలోని మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన రామాచారి అత్యవసర శస్త్ర చికిత్స నిమిత్తమై 2,50,000/- రూపాయల సీఎం



సహాయ నిధిని అందించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పెద్దలు గడ్డం బాల్ రెడ్డ.సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ గూడూరు నిఖిల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ భువనగిరి జిల్లా అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, రామాచారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ,

### గుడి పేట13వ పటాలం కమాండెంట్ ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30, 2026: మంచిర్యాల**

జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో గల టి జి ఎస్ పి 13వ పటాలం లో ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పటాలం కమాండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. దోభీ, కుక్ పోస్టుల కొరకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి ఎలాంటి క్రిమినల్ కేసులలో ఉండకూడదని (సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ధ్రువపత్రం సమర్పించాలి), మంచిర్యాల జిల్లా, గుడిపేటకు చెందిన వారికి, పోలీస్ గా మృతి చెందిన, పదవీ విరమణ పొందిన కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత, కులం, నివాసం ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, అనుభవ పత్రాలు సమర్పించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 6వ తేదీలోగా కార్యాలయానికి చేరుకునే విధంగా సమర్పించాలని తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలోనే ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నాం

### వెల్దండ గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**వెల్దండ,మార్చి,31(జనసముద్రం న్యూస్)**

ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు,ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మండల కేంద్రంలోని మోత్కు పార్వతమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు



సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ రమేష్, నాయకులు కొయ్యల పుల్లయ్య, తుంగ శ్రీను ,క్యాసరపు మల్లేష్, ఉడుత వెంకయ్య,జంగిలి ఆనంద్ , ఉడుత పరమేష్, డేవిడ్, మట్ట మల్లేష్ ,రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు.

## పెరుమండ్ల కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 30**

కల్వకుర్తి మండలంలోని వేపూరు గ్రామలోని పెరుమండ్ల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ కృష్ణయ్య కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా కొండూరు గోవర్ధన్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేపూరి సర్పంచ్ నాగరాజు



బిఆర్ఎస్ నాయకులు , మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ హనుమంతరావు యాదగిరి రావు భగవంతురావు ధర్మారావు వెంకటయ్య పట్టాభి చంద్రయ్య వెంకటేశ్వరరావు శంకర్ మల్లేష్ కాజా తదితరులున్నారు

## ఆమనగల్ మున్సిపల్ అభివృద్ధి నా లక్ష్యం

### ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

సోమవారం ఆమనగల్ పట్టణంలో సురసముద్రం చెరువు అభివృద్ధి పనులు టి, యు, ఎఫ్, ఐ, డి, సి నిధులనుండి, రెండు కోట్ల 50 లక్షలతో సుందరీకరణ పనులను. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో చేపడుతున్న పనులను ఇరిగేషన్ డి ,ఈ, ఏఈ ,మున్సిపల్ డి, ఈ ఏఈ. మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తో .కలిసి, పనులను పరిశీలించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కట్ట మైసమ్మ ఆలయ చైర్మన్ ముక్తాల



వెంకటయ్య, ఎనిమిదో వార్డ్ ఎనుమల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ పూసల సత్యం, గుండ్రాతి కుమార్ గౌడ్ ,గుద్దేటి శివ,కండే సాయి, ఎంగలి ప్రసాద్, బైకని యాదయ్య, సభావాట్ శ్రీను నాయక్, మరియు మున్సిపల్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ మహోత్సవంలో పాల్గోన పాపిశెట్టిరాము

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్ మున్సిపాలిటీ లో జరిగిన బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయిని అనంతుని విద్యావతమ్మ. పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు కౌన్సిలర్ పాపిశెట్టి రామ్. మరియు స్కూల్ హెచ్ఎం రామలక్ష్మి. మరియు స్టాఫ్ కర్ణ భార్గవి. సత్యవాణి. శారద. శోభన సరళ. రజిత. బాబూలాల్. కనకదుర్గ. పద్మ. ఉమావతి. రాధిక. దీప్తి.జయసుధ. అమరావతి సుశీల. మరియు సింగంపల్లి సర్పంచ్ సత్యం 15వ వార్డు కౌన్సిలర్ ఎంగలి భాగ్యమ్మ రఘు. రామన్న మిత్ర మండలి




శ్రీను నాయక్. లక్ష్మీపతి ప్రేమ్. కుమార్.భుజంగం. తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త బుర్రి బాలచంద్రగౌడ్ కి అరుదైన గౌరవం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండలానికి చెందిన సామాజిక కార్యకర్త డా. బుర్రి బాలచందర్ గౌడ్ కి ఉగాది సందర్భంగా ప్రతిష్టాత్మక నంది పురస్కారం లభించింది.కళా నిలయం కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉగాది ఒ శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. బీబీనగర్ మండలం పడమటి సోమరం గ్రామానికి చెందిన డా.బుర్రి



బాలచందర్ గౌడ్ సామాజిక సేవా(రక్తదానం చేస్తూ) కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు గాను ఈ నంది అవార్డుకు ఎంపికయ్యారు.హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్, అబిడ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చలనచిత్ర నటుడు సూర్య శ్రీనివాస్, దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా డా.బుర్రి బాలచందర్ గౌడ్ ఈ అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ,సమాజ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు,సామాజిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొని డా.బుర్రి బాలచందర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# అరెస్టుల విషయం నైజాం నిరంకుశ పాలనను గుర్తుచేస్తుంది

**తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడం సరికాదు నిమ్మల మనోహర్ ఉద్యమకారుల ఫోరం,రాష్ట్ర కార్యదర్శి**

ఎల్కతుర్తి మార్చి 30 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో నిమ్మల మనోహర్ ఉద్యమకారుల ఫోరం, రాష్ట్ర కార్యదర్శి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యమకారుల అరెస్టుల విషయానికొస్తే నైజాం నిరంకుశ పాలన గుర్తుకొస్తుంది, ఎందుకంటే 1969 లో తొలిదశ ఉద్యమం లో దాదాపుగా 369 మంది తమ ప్రాణాలను, బుల్లెట్లకు, మరియు గుర్రాల తో తొక్కించి రక్తపు మడుగులో తమ ప్రాణాలను వదిలారు, దాని తర్వాత మలిదశ ఉద్యమం 2001 నుండి ప్రారంభమై 2013 వరకు తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి దాదాపు 1200 వందల మంది వివిధ రకాలుగా ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలుగా పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యమకారులకు మొండి చేయి చూపింది, తరువాత, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎలక్షన్ల ముందు ప్రచారంలో భాగంగా, హైదరాబాద్ తుక్కుగూడ, బహిరంగ సభలో రాజీవ్ గాంధీ మరియు ఇప్పుడున్న పిసిసి రేవంత్ రెడ్డి గారు మేము అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, మరియు ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్స్ సౌకర్యం,




కల్పిస్తానని ఆ బహిరంగ సభలో చెప్పడం జరిగింది, మరియు మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో ఆరవ గ్యారంటీగా, ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలము ఇస్తానని అందులో పేర్కొనడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు దగ్గర పడుతున్న గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో మరియు ఇప్పుడు జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశంలో కూడా ఉద్యమకారుల విషయం తీసుకురాకపోవడం సోచనీయమైనటువంటి విషయం, 1200 మంది తెలంగాణ రాష్ట్రం కోసం వివిధ రకాలుగా బలిదానాలు చేసుకున్న కుటుంబాలలో 400 మంది కి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, మరియు 550 మంది సంస్కృతిక కళాకారులకు నెలవారి బ్రతి కల్పించి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది, తెలంగాణ ఉద్యమకారులు కొట్లాడి తెచ్చుకున్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో తమ హక్కుల కోసం పోరాడితే అక్రమ అరెస్టులు చేయడం , సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు, అప్పుడు తొలి, మలిదశ ,ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల ఆరోగ్య పరిస్థితులు, రోగాలు, నొప్పులు, బిపి, షుగర్లతో బతుకులు అగామ్య గోచరంగా మారినాయి, అని ఆయన అన్నారు, ఇప్పటికైనా , అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఎలక్షన్ల ముందు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఉద్యమకారుడికి, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కార్డు,250 గజాల ఇంటి స్థలము, నెలకు 25వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యము, మరియు బస్సు పాసు, రైలు పాసు, హెల్త్ కార్డు, పదివేల కోట్ల రూపాయలతో, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అలాగే ముఖ్యంగా అప్పుడు ఉద్యమంలో పనిచేసి ఆరోగ్య రీత్యా వివిధ రకాలుగా చనిపోయిన వారి కుటుంబంలో అందరి ఉద్యమకారులకు కల్పించే , సౌకర్యాలతో, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి, సౌకర్యం కల్పించాలి, అని ఆయన కోరారు, లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేసి, అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన డిమాండ్ చేశారు,

# అల్టిట్యూడ్ పాఠశాల దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా

**--అభివ్యక్తి 2026'తో ప్రతిభకు వేడుకలు**

ఎల్కతుర్తి, మార్చి 30(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సెంట్ థామస్ అల్టిట్యూడ్ పాఠశాల పది సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకుని కొత్త దశలోకి అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు "అభివ్యక్తి 2026" పేరుతో అంగరంగ వైభవంగా జరిగాయి.పాఠశాల ప్రాంగణం కళాత్మక అలంకరణలతో, విద్యార్థుల సందడితో ఉత్సవ వాతావరణాన్ని తలపించింది.

విద్యార్థుల ప్రతిభ ఈ వేడుకల్లో పరాకాష్టకు చేరింది. నృత్యాలు, పాటలు, నాటకాల ద్వారా చిన్నారులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ముఖ్యంగా వ్యవసాయం గొప్పతనం, దేశభక్తి భావనలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను ప్రతిబింబించే నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు ఆలోచింపజేశాయి.సాంప్రదాయ నృత్యాల నుండి ఆధునిక డ్యాన్సుల వరకు ప్రతి ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల





కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ, విద్యార్థులలోని ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అన్నారు. పాఠశాల పదేళ్ల ప్రస్థానంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారం అపారమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రదర్శనలను అభినందిస్తూ, చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ వేడుకలకు హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు.చివరగా విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్, లక్ష్మణ్ చార్యులు (సోషియల్ వర్కర్, ట్యాక్స్ ప్రాక్టిషనర్, స్కూల్ అడ్వైజర్), సునీల్ కుమార్ (సీడీఆర్, స్టేట్ జనరల్ సెక్రటరీ డ కోఆర్డినేటర్, స్కూల్ లీగల్ అడ్వైజర్), జ్ఞానేశ్వర్, రాంబాబు, హసన్పర్తి జోన్ ప్రెసిడెంట్, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, సరిత, ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, కృష్ణ, కవిత, మమత, శ్వేత, గీత, శ్రావణి, కావ్య, అనుష, స్వప్న, అంబాల లావణ్య, రమ్య, మౌనిక, భవాని, దివ్య, రచన తదితరులు పాల్గొన్నారు.మొత్తంగా "అభివ్యక్తి 2026" వేడుకలు పాఠశాల పది సంవత్సరాల విజయగాథను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి.

# ఎల్కతుర్తిలో కాంగ్రెస్ కార్యాలయం కోసం కార్యకర్తల ఎదురు చూపులు

ఎల్కతుర్తి మార్చి 30 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు ఆలస్యమవుతున్నదన్న అసంతృప్తి కార్యకర్తల్లో రోజురోజుకీ పెరుగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, సిద్ధిపేట--కరీంనగర్--వరంగల్ సరిహద్దుల్లో ఉన్న కీలక మండలమైన ఎల్కతుర్తిలో ఇప్పటికీ అధికారిక పార్టీ కార్యాలయం లేకపోవడం వారిని నిరాశకు గురిచేస్తోంది.ఎల్కతుర్తి గ్రామానికి చెందిన యువనాయకుడు గొడిశాల అర్జున్ మాట్లాడుతూ, ప్రస్తుతం చిన్న సమావేశాలు మాజీ అధ్యక్షుల ఇళ్లలో లేదా కొంతమంది సీనియర్ నాయకుల నివాసాల్లో నిర్వహించాల్సిన పరిస్థితి ఉందన్నారు. స్థిరమైన స్థలం



లేకపోవడం వల్ల కార్యకర్తలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దూర ప్రాంతాల నుండి వచ్చే వారు సమావేశాలకు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో మండలానికి చెందిన సీనియర్ నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ తీసుకుని త్వరితగతిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యాలయం ఏర్పాటు అయితే కార్యకర్తల సమన్వయం మెరుగు పడటంతో పాటు పార్టీ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

మంత్రి స్వయంగా ముందుకు వచ్చి ఎల్కతుర్తి మండల కేంద్రంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి తన చేతుల మీదుగా ప్రారంభించాలని కార్యకర్తలు కోరుతున్నారు. "ఎల్కతుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఎప్పుడు వస్తుంది?" అన్న ఆశతో వారు ఎదురు చూస్తున్నారు.

# పాలకవీడు ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులుగా షేక్ రియాజ్ నియామకం

జనసముద్రం న్యూస్ 31 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్థిక రిపోర్టర్ అలవాల రవికుమార్

హుజూర్ నగర్ టౌన్: గౌరవ మంత్రి వర్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కూమార్ రెడ్డి గారి అదేశానుసారం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రదాన కార్యదర్మి యరగాని నాగన్న గౌడ్ గారు నియమించిన శ్రీ షేక్ రియాజ్ తండ్రి బాషా గారి నివాసం కోమటికుంట గ్రామం జాన్ పహడ్ పోస్ట్ పాలకవీడు మండలం గారిని పాలకవీడు ఐ ఎన్ టియు సి మండల అధ్యక్షులు



గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయండి జారిచేయడం ఆయనది

ఇట్టి నియామకం ఈ రోజు నుండి అమలులోకి వచ్చును కావున శుభాక్షాంక్షలు తెలుపుతూ. మీ ప్రాతంలో ఐ ఎన్ టి యు సి అభివృద్ధికి కృషి చేస్తారని సంఘటిత అసంఘటిత కార్మికు న్యాయమైన డిమాండ్ల సాధనకై పోరాటాలు చేయించు ఐ ఎన్ టి యు సి సభ్యత్వం పెంపొదిస్తారనినియామకం గావించనైనది.

ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు సైదానాయక్ నియోజకవర్గ అధ్యక్షులు, బెల్లం కొండ గురవయ్య . కోమటికుంట సర్పంచి సునీత లక్ష్మణ్ నాయక్ ఉప సర్పంచి మాధవి బుచ్చయ్య కోమటికుంట గ్రామ శాఖ అధ్యకులు మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఎల్కతుర్తి మార్చి 30 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆయనను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల అబ్జర్వర్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ అశోక్ ముఖర్జీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి మాజీ మండల అధ్యక్షులు



ఇంద్రసేనారెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి మాజీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ మాజీ యూత్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోజి రెడ్డి రావుల రమేష్ ముప్పు శ్రీను అంబాల స్వామి శనిగరపు వెంకటేష్ డాక్టర్ బుల్లెపోగు రమేష్ అంబాల రమేష్ గోడిశాల అర్జున్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్స్ వినయ్ గౌడ్ అంబాల యువరాజ్ కోరే పున్నాం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ప్రవర్తనా తీరు అసభ్యకరం

**- చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

శాసనసభ వేదికగా సీనియర్ దళిత నాయకుడు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరమని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దళితుల పట్ల కౌశిక్ రెడ్డి ప్రదర్శిస్తున్న వివక్షా రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. కడియం శ్రీహరి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక పదవులు చేపట్టిన వ్యక్తి పట్ల అసెంబ్లీ సాక్షిగా కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరంగా ఉందన్నారు. దళితులపై దుర్భాషలాడడం ఆయనకు ఇదేమి కొత్త కాదు, గతంలోనూ అనేకసార్లు ఇలాగే అహంకార పూరితంగా వ్యవహరించారని విమర్శించారు.



కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, కౌశిక్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పని పక్షంలో కౌశిక్ రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చేశారు. క్షమాపణ చెప్పని పక్షంలో కౌశిక్ రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సామాన్య ప్రజల ప్రతి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుంది బండి రమేష్

జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 31

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నిన్న బోరబండ శివయ్య బస్తీలో పర్యటించిన ఆయనకు స్థానికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు, అక్కడ చెత్త వేయడం పైన ప్రజలు రమేష్ కి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన అప్పుడే రైల్వే ఉన్నతాధికారులకు, మున్సిపల్ అధికారులకు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడారు. ఈ విషయమై సోమవారం రోజున సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ని వ్యక్తిగతంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బోరబండ రైల్వే స్టేషన్ పరిధిలోని ఖాళీగా ఉన్న స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి రక్షణ కోసం సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని దీంతోపాటు వీధిదీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడినుండి



చెత్త డంపింగ్ ను తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వే జిఎం శ్రీవాస్తవ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులని ఆదేశించారని బండి రమేష్ పేర్కొన్నారు. అలాగే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి. గతంలో బోరబండ రైల్వే స్టేషన్ కు ఆర్టిసి బస్సులు నడిచేవని వీటిని నిలిపియడంతో ప్రస్తుతం ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్ళీ బస్సులను స్టేషన్ వరకు నడపాలని ఆర్టీసీ వారిని విజ్ఞప్తి చేశారు...

# కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ



ఎల్కతుర్తి మార్చ్ 30 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఇటీవలే మండల స్థాయి పదవులను రద్దు చేసి విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి ఆదేశాల మేరకు నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానించిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్లు పెద్ది వెంకటనారాయణ గౌడ్, అశోక్ ముఖర్జీ, సమక్షంలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మొత్తం 20 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికి కేటాయించిన పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఐక్యంగా పనిచేసే పార్టీ బలవపేతానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా తీసుకొని సమిష్టిగా కృషి చేస్తామని అబ్జర్వర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ స్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30, 2026:**





ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ. డా. శ్రీధర్, ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్ లతో కలిసి ఆసుపత్రిలోని వార్డులు, డయాలసిస్ సెంటర్, ప్రహరీ గోడ, మరమ్మత్తుల నిర్మాణ పనులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు దాదాపు 1 వెయ్యి మంది ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలకు వైద్య సేవల నిమిత్తం వస్తుంటారని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, వైద్య పరికరాలు, సదుపాయాలు కల్పించి త్వరలోనే ఆసుపత్రిని నూతన భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎక్స్ రే ద్వారా ప్రతి రోజు దాదాపు 200 మంది సేవలు పొందుతున్నారని, ప్రజలకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందించడం జరిగిందని తెలిపారు. 1 సంవత్సరం పాటు ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించేందుకు, అవసరమైన మందులు, శస్త్రచికిత్స సేవలు, నాణ్యమైన ఆహారం అందించే దిశగా కార్యచరణ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో అధిక సంఖ్యలో ప్రసవాలు జరగడం సంతోషంగా ఉందని, వర్షాకాలంలో గర్భిణులకు ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 8వ తరగతి గదిని సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. తదనంతరం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్ లతో కలిసి ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరం, హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణుల వైద్య ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా వివరించాలని తెలిపారు. మహిళల సంబంధిత వ్యాధులు, మహిళా సంఘాలకు అన్ని రకాల వైద్య పరీక్షలు తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ద్వారా చేయించడం జరుగుతుందని, 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్, ఇతర క్యాన్సర్లు రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా వ్యాధినిరోధక శక్తి పెంపొందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు భాగస్వామ్యం చేస్తూ తమ ఆడపిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో అసంక్రమణ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, చికిత్సలు అందించడం, అవగాహన కలిగించడమే కాకుండా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలకుండా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి.బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించడంతోపాటు క్షయ వ్యాధి నియంత్రణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుబాటులో ఉన్న పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామాలలో సైతం అనుమానిత వ్యక్తులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించి వ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్యుల సూచన మేరకు క్షయ వ్యాధిగ్రస్తులు వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు మందులను వినియోగించాలని తెలిపారు. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులతో పాటు పోలియో, ఇతర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యాధులను గుర్తించి, సరైన చికిత్స అందించడం కొరకు ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, వైద్యాధికారి డా స్నేహిత, సి హెచ్ ఓ లు వెంకటేశ్వర్లు, నామ్ దేవ్, దీక్షిత రాణి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30, 2026:** మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల)పి. చంద్రయ్య, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 2026-27 సంవత్సరానికి గాను పార్ట్ 1 కొరకు 1 కోటి 6 లక్షల 96 వేల 992 రూపాయల బడ్జెట్ అంచనా రూపొందించడం జరిగిందని, పార్ట్ 2 కొరకు 1 కోటి 66 లక్షల 13 వేల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాలకు ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్ మ్యాచింగ్, నాన్ మ్యాచింగ్ పథకం నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు



సమర్పించడం జరిగిందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలు సమకూర్చడం జరుగుతుందని, వేసవి అయినందున గ్రంథాలయాలలో ఎ.సి., కూలర్లు, వాటర్ మోటార్, గ్యాస్, సి సి కెమెరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు, గ్రామపంచాయతీలలో గ్రంథాలయ పన్ను చెల్లింపులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేక వసతుల కల్పన, కావలసిన పుస్తకాలు, కంప్యూటర్, హెడ్ ఫోన్లు, స్పీకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్ "లో భాగంగా.. జైపూర్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహణ,





**మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదు.... మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు,**
**డ్రైవర్లకు కంటి పరీక్షల నిర్వహణ,**
**సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత... రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా,(డి, ఐ, జి)**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30,2026:**

రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఆదేశాల మేరకు చేపట్టిన "అరైవ్ అలైవ్ ఫేజ్-3" కార్యక్రమంలో భాగంగా సోమవారం జైపూర్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో దుబ్బపల్లి ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా,(డి. ఐ. జి) మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డుభద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు,కంటి వైద్య శిబిరాలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన యువకులు, కార్మికులు, విద్యార్థులు రోడ్డు భద్రతపై తెలుసుకున్న విషయాలను తమ గ్రామాలు,కాలనీలు, స్నేహితులు,కుటుంబ సభ్యులు మరియు సహచరులకు తెలియజేసే దూతలుగా మారాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించేలా చైతన్యవంతం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరిస్తూ,వారి భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి సమయంలో డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్డుపై నడిచే వారిని గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. కనీస జాగ్రత్తలు పాటిస్తే రోడ్డుప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతో రామగుండం కమిషనరేట్‌ను ప్రమాదరహిత ప్రాంతంగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ ఎ .వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్ , చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ, జైపూర్ ఎస్ఐ, జి. రాజశేఖర్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30, 2026:**





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ పట్టణానికి చెందిన దాసరి ప్రవీణ్ కుమార్, దాసరి రమేష్ లు తమ తాతల నుండి వస్తున్న పట్టా భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, ఈ పొరపాటును సవరించి తనకు పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. కిష్టంపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో నిజామాబాద్ నుండి జగదల్పూర్ జాతీయ రహదారి 63 లోని కిష్టంపేట, భీమారం మధ్యలో ఉన్న జోడు వాగులపై నూతన వంతెన నిర్మించాలని కోరారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తనకు గిఫ్ట్ దస్తావేజు, న్యాయస్థానం డిక్రీ ద్వారా సంక్రమించిన భూమి పట్టాను కొందరు అక్రమంగా రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం అశోక్ రోడ్డు కు చెందిన పాలకుర్తి రమాదేవి తన భర్త పేరిట గల భూమిని ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ తలండి స్వరూపారాణి తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన భీమనపల్లి రామచంద్రం తనకు చెన్నూర్ మండలం బాబురావుపేట గ్రామ శివారులో గల భూమి ఆన్ లైన్ భూభారతి నందు అసైన్డ్ భూమిగా చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను మోసం చేసిన నిందితుడి అరెస్ట్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 30**



మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎనిమిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి లోబరుచుకున్న నిందితుణ్ణి మహబూబాబాద్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం నిందితుడు చోరగుడి జోసెఫ్ తండ్రి పేరు దేవపాల్, వయస్సు: 23 సం.లు, వృత్తి: ప్రైవేట్ జాబ్ గ్రామం గోవిందరావు పేట మండలం, ములుగు జిల్లా అనునతడు మహబూబాబాద్ కి వచ్చినప్పుడు బస్టాండ్ లో మైనర్ బాలికను పరిచయం చేసుకుని, ఫోన్ మాట్లాడుతూ ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి శరీరకంగా లోబరుచుకొన్న విషయమై బాలిక తల్లికి తెలియపర్చగా బాలిక తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి, ఆదివారం నిందితున్ని అదుపులోకి తీసుకుని అతనిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినామని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# పురపాలక సంఘంలో బడ్జెట్ ప్రత్యేక సమావేశం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):** పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ వద్లూరి సరిత అధ్యక్షతన హాజరైన కౌన్సిల్ సభ్యుల సమక్షంలో ఆర్థిక సంవత్సరం 2025- 26 సవరణ బడ్జెట్, 2026- 27 నకు గాను అంచనా బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. బడ్జెట్ అంచనాలు రూపొందించి ఆమోదం పొందించారు. ఆర్థిక సంవత్సరం 2026- 27 నకు గాను మున్సిపల్ సాధారణ అంచనా బడ్జెట్ ఆదాయం రూ.465. 71 లక్షలు, 2026- 27 నకు గాను మున్సిపల్ సాధారణ అంచనా బడ్జెట్ వ్యయం రూ. 464. 59 లక్షలు, ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో వచ్చేవి



రూ.2705. 00 లక్షలు, డిపాజిట్ల రూపంలో వచ్చేవి రూ. 20. 00 లక్షలు, ఆర్థిక సంవత్సరం 2026- 27 నకు గాను అంచనా బడ్జెట్ మొత్తం3190. 71 లక్షలు, తదుపరి కౌన్సిల్ యొక్క సాధారణ సమావేశం ఏర్పాటుచేసి వివిధ అంశములు చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస, కౌన్సిల్ సభ్యులు, కొట్టే సునీత, కనుమల్ల రాజశేఖర్, వద్లూరి అనూష, ఒలుగత్తుల సురేష్, కొత్త సుమలత, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి, జిట్ట మంగ, మేనేజర్ ప్రశాంత్, ఏఈడి. నరేష్, సీనియర్ అకౌంటెంట్ ఎం.నరేందర్, జూనియర్ సహాయకులు కె. శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముప్పై వసంతాల అపూర్వ కలయిక

**జనసముద్రం న్యూస్ మార్చి 30: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండపల్లి డిండి మండల కేంద్రంలోని నవచైతన్య ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1995 - 96 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు డిండిలోని ఈజే ఫంక్షన్ హాల్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ప్రధానోపాధ్యాయుడు శ్రీరామదాసు మధుసూదనాచారి, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్,గోవర్ధన్ రావు,జంగయ్య,విష్ణువర్ధన్ చారి,జ్యోతి స్కూల్ టీచర్ గుజ్జ దామోదర్ రెడ్డి లు విద్యార్థులచే సాదరంగా ఆహ్వానించకాబడ్డారు.ఈ సందర్భంగా గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికలను అందజేశారు.వీరితోపాటు పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్,ఆయాగా సేవలందించిన మహేశ్వరం యాదగిరి



చారి,దొడ్ల ఎల్లమ్మ లను ఘనంగా సన్మానించడం జరిగింది.30 వసంతాల అపూర్వ కలయిక సందర్భంగా గురువులు,విద్యార్థులు తమ పూర్వ జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.తమ యొక్క యోగక్షేమాలలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు.అకాల మరణం పొందిన అలనాటి ఉపాధ్యాయులు,విద్యార్థులను ఈ సందర్భంలో స్మరించుకొని నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఆర్ మధుసూదనాచారి మాట్లాడుతూ 30 ఏళ్ల తర్వాత గురువులు,విద్యార్థులు ఒకేచోట కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.

పాఠశాలలో ఈ పదవ తరగతి బ్యాచ్లో 25 మంది విద్యార్థులు అభ్యసించినట్లు తెలిపారు. వీరిలో ముగ్గురు అకాల మరణం పొందగా 22 మంది విద్యార్థులకు గాను ఈ కార్యక్రమానికి నలుగురు స్త్రీలు,పదిహేడు మంది పురుషులు హాజరు కావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.ఒకరు విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.తమ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులుగా,ప్రైవేట్ రంగాల్లో, వ్యాపారస్తులుగా స్థిరపడ్డారని హుందాగా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముచ్చర్ల విజయ్,కాసుల సురేష్ చారి(బిహెచ్ఇఎల్),ఎలకుర్తి సంతోష్,జగత్ రెడ్డి,కాయితి కరుణాకర్ రెడ్డి,కొత్త విజయ్,నర్మదా,కాయితి కవిత,అరుణ,గాదె కవిత,మాడిశెట్టి సత్యం(ఎస్ఐ),నవీన్ రెడ్డి,నూకం శ్రీను,యాదగిరి,వెంకటేష్,నాగేశ్వరరావు,లక్ష్మీపతి, వావిళ్ళ తిరుపతి,బికుమాండ్ల రాజేందర్,జమ్మ సురేష్,ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపికలు పూర్తి,





**మంచిర్యాల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30, 2026:**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలలో ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానం (జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వెనుక, బస్టాండ్ సమీపంలో) లో నిర్వహించగా, ఆన్ లైన్ లో ముందస్తుగా నమోదు చేసుకున్న అర్హులైన విద్యార్థులు పాల్గొన్నారని, ఎంపికలలో భాగంగా అభ్యర్థులకు శారీరక కొలతలు (ఎత్తు, బరువు), మోటార్ నైపుణ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6 ఐ 10 మీటర్ల షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కిలో మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగుతో పాటు వైద్య పరీక్షలు (ఏజ్ వెరిఫికేషన్) నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

# సింగరేణి లో ప్రైవేట్ కార్మికులకు రక్షణ సూత్రాలు ఎక్కడ...? :

# సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి.

**- ఓసీ టు వి పి ఆర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ప్రాజెక్టు లో కార్మికుల ప్రాణాలకు రక్షణ ఉందా...?**

**- నిద్రావస్థలో ఏరియా సింగరేణి అధికారులు...?**

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 30.**

మణుగూరు ఏరియా సింగరేణి ఓసి టు వి పి ఆర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ఓబి కంపెనీలో పనిచేస్తున్న ప్రవేట్ కాంటాక్ట్ కార్మికులకు రక్షణ సూత్రాలు కరువైనయని సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి మండిపడ్డారు.ఈ సందర్భంగా తాను విలేకరులతో మాట్లాడుతూ ఓసి టు వి పి ఆర్ దుర్గ (డీ ఐ ఎం పి ఎల్) ఆదివారం మొదటి షిఫ్ట్ లో 740 ఆర్ ఎల్ లో 196 నంబర్ గల స్కానియా డంపర్ లోడుతో బ్రేక్ డౌన్ అవ్వగా సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తరువాత దుర్ఘటన చోటు చేసుకుంది. ఆగిపోయిన స్కానియా డంపర్ టైర్ విప్పే క్రమంలో ప్రమాదవశాత్తు టైర్ పేలిన సంఘటనలో బీహార్ కు చెందిన టైర్ ఫిట్టర్ మహమ్మద్ సర్ఫరాజ్ 40 సంవత్సరాలు తీవ్రంగా



గాయపడగా సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు క్షతగ్రాతుని పరీక్షించిన వైద్యులు సర్ఫరాజు చనిపోయినట్లుగా ధ్రువీకరించారు, సాయి లాల్ యాదవ్ 50 సంవత్సరాలు, జగదీష్ కుష్వాల్ 50 సంవత్సరాలు, మంతు కుమార్ 30 సంవత్సరాలు, మహమ్మద్ తాజ్ అన్వర్ 20 సంవత్సరాలు, గాయపడిన సాయిబులాల్ యాదవ్ను మెరుగైన వైద్యం కోసము కొత్తగూడెం తరలించారు. చైనా టైర్లు వాడడం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుని డంపర్ టైర్లు తీయడానికి ఫోర్క్ లిఫ్టర్ మిషన్ సహాయంతో ఊడదీయాల్సిన టైర్లని కార్మికులను పెట్టి తీయడం వల్ల ఈ ప్రమాదము చోటు చేసుకున్నది కనీసం సింగరేణి ఏరియా సేఫ్టీ అధికారులు, సేఫ్టీ అధికరికి రెండుసార్లు ట్రాన్స్ఫర్ అయిన బదిలీ చేయకుండా ఇక్కడ ఉంచడానికి గల కారణాలు ఏమిటి...? ఈ అధికారి మణుగూరు ఏరియాలో 20 సంవత్సరాలు పైగా పనిచేస్తూ పాదకపోయినాడు, లాంగ్ స్టాండ్ ఉంచిన



అధికారులను ఎమ్మటే బదిలీ చేస్తే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని కార్మిక సంఘాల నేతలు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేఫ్టీ ఓర్మెన్ రూములకే అంకితమై మైన్ లో ఎలాంటి పర్యవేక్షణ చెయ్యకుండా ఆఫీసుకే అంకితమై ప్రవేట్ ఓబి కంపెనీ ఇచ్చే బహుమతులు వారి డ్యూటీలు మర్చిపోయినారు. వాహనాలకు సరైన ఫిట్నెస్ లేక నిరంతరం ఏదో ఒక ప్రదేశంలో స్కానియా డంపర్లు ఆగిపోయి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇట్టి విషయాన్ని త్వరలోనే డిప్యూటీ మైనింగ్ సేఫ్టీ డి ఎం ఎస్ హైదరాబాద్ వారికి సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఓబి కంపెనీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేయనున్నట్టు తాను తెలియజేశారు.

# లింగమయ్య జాతరలో కట్టుదిట్టమైన భద్రత కోరిన సామాజిక కార్యకర్త కుమ్మరి రాజు

**మల్కాజిగిరి30 మార్చ్ (జన సముద్రం):**

సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర సమీపిస్తున్న వేళ, భక్తుల భద్రతపై మళ్లీ ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ఏప్రిల్ 1 నుండి 6 వరకు జరిగే ఈ జాతరకు భారీగా భక్తులు తరలిరానున్నారు.ప్రతి ఏడాది రద్దీ పెరుగుతున్నప్పటికీ, భద్రతా ఏర్పాట్లు మాత్రం తగిన స్థాయిలో లేవని సామాజిక కార్యకర్త కుమ్మరి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సన్నని మార్గాలు, అడవి ప్రాంతం, కష్టమైన ట్రెక్కింగ్ కారణంగా ఒకేసారి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుతుండటంతో తోపులాటలు జరుగుతున్నాయని తెలిపారు.గతంలో జరిగిన ప్రమాదాల్లో భక్తులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నప్పటికీ, ఇంకా సరైన చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్



చేశారు.ఇంకా, జాతర సమయంలో భక్తులను లక్ష్యంగా చేసుకుని కొంతమంది వ్యాపారులు అధిక ధరలకు నీటి బాటిళ్లు, ఇతర అవసరమైన వస్తువులు విక్రయించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు.ఈ నేపథ్యంలో, కుమ్మరి రాజు తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయాన్ని కలిసి, ఎం.ఎస్.ఎస్ కార్యదర్శి సోమరాజుకు వినతి పత్రం సమర్పించారు.దీనిపై స్పందించిన అధికారులు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీతో చర్చించి భక్తుల భద్రత కోసం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జాతరను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కుమ్మరి రాజు కోరారు.

# బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30, 2026:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 6 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని, అనాధ పిల్లలను గుర్తించి వారిని తగిన వసతి గృహాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికులను గుర్తించి వారికి తగిన పారితోషకం ఇప్పించాలని, 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పాఠశాలలలో చేర్పించాలని, ఇటుక బట్టీల దగ్గర ఉండే పిల్లలకు పని దగ్గర ప్రదేశాలలో పాఠశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనాధ పిల్లలు, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయా వసతి గృహాలలో చేర్పించాలని, చైల్డ్ హెల్ప్ లైన్ కు అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి , అదనపు గిరిజన సంక్షేమ శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి,


**డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30, 2026:**

జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీ కేరి, మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ



తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 300 ఇళ్లకు / 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన-2027



మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారుగా 1 వేయి 899 మంది (10 శాతం అదనం తో కూడిన) ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది: మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్: రాహుల్‌గాంధీ ఆకాంక్షను తమ ప్రభుత్వం నెరవేర్చిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పెద్దల సభలో పేపర్లు చించి ఛైర్మన్‌పై వేయడం మంచి పద్ధతి కాదన్నారు. “ కేసీఆర్ కుటుంబ సభ్యులు ఇసుక దోపిడీ చేశారు. గిగ్ వర్కర్ల కోసం మంచి పాలసీ తెస్తాం. తెలంగాణ ఉద్యమకారులను మా ప్రభుత్వం ఆదుకుంటుంది. శాసనసభలో కౌశిక్‌రెడ్డి ప్రవర్తన దారుణంగా ఉంది.




కేటీఆర్ దృష్టిలో పడాలని చూస్తున్నారు. మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా సన్నబియ్యం ఇవ్వడం లేదు. మేం మాత్రం రాష్ట్రంలో సన్నబియ్యం ఇస్తున్నాం” అని అన్నారు.

# ఆశా వర్కర్ల జీతాల సమస్యలపై నిరసన కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 30.**

చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు సకాలంలో వేతనాలు అందడం లేదని పినపాక మండల వ్యాప్తంగా పనిచేసే ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మాట్లాడారు. ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్దిరోజులుగా కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నిరసన తెలియజేస్తున్నామన్నారు తమపై అనవసర నిర్బంధాలు విధించడం పట్ల అసంతృప్తి



వ్యక్తం చేస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆశా వర్కర్లు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పినపాక మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నవనీత కృష్ణుడిగా అలరించిన ఒంటిమిట్ట రామయ్య





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 30:
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్నఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం స్వామివారు నవనీత కృష్ణాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.
ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తూ మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా సాగింది. మార్గమంతా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.
పురాణాల ప్రకారం బాలకృష్ణుడు వెన్నదొంగగా ప్రసిద్ధి. యశోదమ్మ ఇంట్లోనే కాక రేపల్లెలోని ప్రతి ఇంటికీ వెళ్లి వెన్నను ఆరగించేవాడని కథలు చెబుతాయి. ఈ బాలకృష్ణుడి లీలలను స్మరింపజేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్‌తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మానవత్వమే మతం బాధితుడికి నిరంతర అండ.

**-రెండున్నరేళ్లుగా మందుల సాయండ**
**-ప్రాణదాతగా నిలిచిన, సేవా తాత్పరుడు,యం, బద్దే నాయక్.**



కుందుర్పి, మార్చి,30, జనసముద్రం న్యూస్:
మానవత్వంమే మతంని బోదపల్లి బాదితుడికి నిరంతరం అండగా నిలిచారు మానవతా వాది సమాజసేవకుడు, జిల్లా సేవా అవార్డు గ్రహీత,యం, బద్దేనాయక్.ఆయన ఆదివారం మిడియాకు తెలిపిన మరిన్ని వివరాలు ఇలా. కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం మానవత్వం అని మరోసారి చాటుకున్నారు ఆయన.. కళ్యాణదుర్గం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ,చైర్మన్ ,యం,బద్దే నాయక్. కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర అనే వ్యక్తి తీవ్రమైన లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన అతనికి నెలకు సుమారు రూ.12 వేలు విలువైనమందులుకొనడంకూడా భారంగా మారింది. ఈ పరిస్థితిని గుర్తించిన బద్దే నాయక్ అప్పట్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గత రెండున్నరేళు ్లగా ప్రతి నెల మందులు అందజేస్తూ బాధితుడికి అండగా నిలుస్తున్నారు. తాజాగా ట్రస్ట్ వైస్ చైర్మన్, సురేష్ కుమార్‌తో కలిసి మందులను పంపిణీ ఆదివారం పంపిణీ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.
"సొంతవాళ్లే దూరంగా ఉంటున్న ఈ కాలంలో, ఒక కుటుంబ బాధను తన బాధగా భావించి రెండేళ్లకు పైగా సాయం చేస్తున్న బద్దే మానవత్వం గల గొప్ప మహనీయుడు నాయక్ సేవలు అమూల్యం" అని గ్రామస్తులు బద్దె నాయక్ అభినందించి , ఆయన చేరవేస్తున్న సమాజసేవలను ప్రశంసించారు.
బాధితుడు మాట్లాడుతూ, "ఈ మందులు ఆగితే నా ప్రాణం ఆగినట్టే" అని వాపోయాడు.
ప్రజా సేవే లక్ష్యంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు మరెంతో మందికి ఆదర్శంగాను స్ఫూర్తిదాయకంగాను కళ్యాణదుర్గ నియోజకవర్గంలో ప్రజలు మన్ననలు పొందేలా నిలుస్తున్నారు అని చెప్పడం విశేషం.

# పోలీసు వారి హెచ్చరిక
# ఏలూరు జిల్లా భీమడోలు మండలం భీమడోలు మండల గ్రామ ప్రజలకు పోలీసు వారి సూచనలు




భీమడోలు,జనసముద్రం ప్రతినిధి మార్చ్ 30:
వేసవికాలం నేపథ్యంలో భీమడోలు సర్కిల్ పోలీసులు వినూత్నంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాల్లో మైక్ ద్వారా అనౌన్స్ చేస్తూ, ఊర్లకు బయటకు వెళ్లే వారు తమ బంగారునగలు బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచిస్తున్నారు. అలాగే, ఇంటి వద్ద వాహనాలు,బైకులు, కార్లు వదిలి వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తుల మాయమాటలకు లోనవ్వకూడదని హెచ్చరిస్తున్నారు. తెలియని వ్యక్తులను నమ్మి ఇళ్లకు అనుమతించవద్దని కూడా సూచనలు చేస్తున్నారు.
ప్రజల ఆస్తి భద్రత కోసం ఈ వినూత్న ప్రకటనలు చేస్తున్న భీమడోలు పోలీస్ బృందం చర్యలను

# బుట్టాయిగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం




జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 30,
ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మండలం, బుట్టాయగూడెం గ్రామంలో ఈరోజు బుట్టాయిగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పలివెల దావీదు గారి అధ్యక్షుతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది, ఈ సమావేశం ముఖ్య ఉద్యేశం . అనేక మంది మతోన్మాదులు ూజ ూ లు ప్రార్థనకు వెళ్ళితే వారికి ఉన్న రిజర్వేషన్లు తెసివేపిస్తామని ఆ కులము నుండి వెలివేపిస్తామని ప్రజలను భయానక పరిస్థితి కలిగిస్తున్నారు ఇది అసత్యం అని కులానికి మతానికి సంబంధం లేదని ఈ విషయంలో ప్రజలు భయపడవద్దని అలాగే ప్రభుత్వం దళిత క్రిస్టియన్ లకు ూజ హోదా కలిగించాలని ప్రభుత్వం ను కోరుచు గ్రామాలలో మత విధ్యేశాలను కలిగించి ప్రార్థనలకు వెళు ్ళచున్న వారిని హించించు చున్నవారినుండి ప్రార్థనలకు వెళ్ళుచున్న వారికి రక్షణ కలిగించాలని కోరడమైనది ఈ సమావేశంలో గౌవరవ సలహాదారులు మడి జోసపు కనిపే జార్జిముల్లర్ గౌరవ అధ్యక్షులు డా.టి పాల్ , కార్యదర్శి. కొప్పుల .దానియేలు(కర్మెలు ఆత్మీయ సహవాసపు వ్యవస్థాపకులు), ఉపాధ్యక్షులు గొడ్డు యోసేపు, ఉపకార్యధర్శి. పులపాకుల కుమార్ పాల్ మరియు యేసుపాదం. యడ్లపల్లి దానియేలు సాల్మాన్ రాజు. కూరం ఏలియా .కె యస్ రాజు, సరియం రాంబాబు. సరియం ఇస్సాకు, బషీర్ పాల్ గుండి ఫిలిప్ మరియు పాస్టర్స్ కు మద్దతుగా న్యూడెమోక్రసి పార్టీ నుండి తగరం బాబూరావు రాఘవ వినోద్ .మద్దతు పలికారు,మండలం నలుమూలల నుండి 90 మంది పాస్టర్స్ ఈ సమావేశానికి హాజరయ్యారు.


# అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కళ్యాణం
# - అధికారులకు మంత్రి సవిత పిలుపు




ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 30:
ఒంటిమిట్టలోనిశ్రీ కోదండరామస్వామి వారి కళ్యాణోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత పిలుపునిచ్చారు.
ఒంటిమిట్టలోని టీటీడీ సమావేశ మందిరంలో సోమవారం మధ్యాహ్నం ఆమె జిల్లా మరియు టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏప్రిల్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దంపతులు శ్రీ కోదండరామస్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా సమర్పించే పట్టు వస్త్రాల కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ ఏర్పాట్ల వివరాలను మంత్రికి వివరించారు.
ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో టీటీడీ, జిల్లా మరియు పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సం గాలికి ఎగిరిపోయిన ఇంటి రేకులు

మార్చి 30 జన సముద్రం న్యూస్
(అర్ధవీడు) మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు
ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం వీచిన తీవ్రమైన ఈదురు గాలుల వల్ల అర్ధ వీడు మండలం కాకర్ల గ్రామంలో పలు ఇళ్లపై వేసిన రేకులు ఎగిరిపోయాయి.
వాతావరణం లో ఒక్కసారిగా వచ్చిన మార్పుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అకస్మాత్తుగా మొదలైన గాలివాన తీవ్రత పెరగడంతో పలు నివాసాల రేకులు ఒక్కసారిగా గాలికి లేచి దూరంగా పడిపోయాయి రేకులు లేచిపోవడంతో ఇంట్లోని సామాగ్రి నిత్యవసర వస్తువులు తడిసిపోయి నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మెరుపులు, ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం రావడంతో ఏం జరుగుతుందో అర్థమయ్యేలోపే అంతా తడిసిపోయింది ఉండడానికి గూడు లేక ఇబ్బంది పడుతున్నాం అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అదృష్టం కొద్దీ ఆ సమయంలో కుటుంబ సభ్యులు

జాగ్రత్త పడటంతో ప్రమాదం తప్పింది.

# రాజుగుంట గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభం

**సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ముక్కా.రూపానంద రెడ్డి ,ముక్కా.సాయి వికాస్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఏ. శ్రీధర్**

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి 30
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం రాజగుంట గ్రామపంచాయతీ నూతన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎం ఎల్ ఏ ఏ శ్రీధర్ రాజుగుంట గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా స్వచ్ఛ రథాన్ని కూడా ప్రారంభించిన ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ చిట్వేల్ మండలం రాజుగుంట గ్రామంలో ప్రజల కోసం కొత్త సచివాలయం మరియు స్వచ్ఛరథం విజయవంతంగా ప్రారంభం అయ్యింది.
ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు ఏ శ్రీధర్ రాష్ట్ర యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
**ముక్కా రూపానంద రెడ్డి గారు మాట్లాడుతూ**
ఈ సచివాలయం ద్వారా రాజుగుంట గ్రామంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించగలరని, ఆధునిక సదుపాయాలతో ప్రజా సౌకర్యాలను పెంచే ప్రయత్నం చేస్తూ తెలిపారు. ప్రజలుతమసమస్యలను త్వరగా పరిష్కరించుకునేలా ఈ సచివాలయం నిర్మించబడిందని, స్థానిక అభివృద్ధికిఇది ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, సంబధిత



అధికారులు, ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో టీటీడీ ఆలయాల వైభవాన్ని తెలియజేసే ఫోటో ప్రదర్శన

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 30:
ఒంటిమిట్టలోజరుగుతున్నశ్రీకోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయాల సమగ్ర సమాచారాన్ని భక్తులకు టీటీడీ అందుబాటులో ఉంచింది. ఒంటిమిట్టలోని పీఏసీకి ఎదురుగా టీటీడీ సమాచార విభాగం ఆధ్వర్యంలో ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు.
ఈ ప్రదర్శనలో ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయ చరిత్ర, ఆలయంలోని అద్భుత శిల్పకళా వైభవం, శిల్పసంపదకుసంబంధించినచిత్రాలనుప్రదర్శించారు . అలాగే జాంబవంతుడు, తాళ్లపాక అన్నమాచార్య విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా భక్తులకు అందుబాటులో ఉంచారు.
అదేవిధంగా దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం,నందలూరుసౌమ్యనాథస్వామిదేవాలయం,జమ్మలమడుగు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వంటి ఆలయాలతో దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా



ఉన్న టీటీడీ ఆలయాల వివరాలను కూడా ప్రదర్శనలో పొందుపరిచారు.
ప్రతి ఆలయానికి సంబంధించిన చరిత్ర, స్థాపన నేపథ్యం, ప్రత్యేకతలు, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పాటు ఆయా ఆలయాలకు చేరుకునే మార్గాల వివరాలను సవివరంగా తెలియజేశారు.
ఈ సమాచారం భక్తులకు భవిష్యత్తులో ఆలయ




దర్శనాలకు ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.
బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు ఈ ప్రదర్శనను తిలకించి టీటీడీ ఆలయాల చరిత్ర, వైభవం, విశిష్టతలను తెలుసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.

# ఏప్రిల్ 1 న ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

**వాహనదారులు పోలీసు శాఖకు సహకరించాలి...జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 30:
ఏప్రిల్ 1 న బుధవారం ఒంటిమిట్ట లో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కడప నగరంలో, ఒంటిమిట్ట రహదారి, రేణిగుంట రహదారిపై ట్రాఫిక్ మళ్లింపు అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్.పి గారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మళ్ళింపు ఏప్రిల్ నెల 1 వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి 2 వ తేది ఉదయం 8:00 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమ నిర్వహణ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాతీయ రహదారి-716 మీదుగా వచ్చు భారీ వాహనాలను రేణిగుంట, రాజంపేట, కడప వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల ద్వారా జాతీయ రహదారి-716 మీదుగా కాకుండా ఇతర మార్గాలలో ఏప్రిల్ 1వ తేది ఉదయం 9:00 గం.ల నుండి 2వ తేది ఉదయం 8:00 గం.ల వరకు దారి మళ్ళించడం జరుగుతుంది. రాజంపేట వైపు నుండి వచ్చు ద్విచక్ర వాహనాలు, ఆర్.టి.సి. బస్సులు ఒంటిమిట్ట మండలం సాలాబాద్ క్రాస్ వద్ద మరియు సిద్ధవటం మండలం ఉప్పరపల్లి సాయిబాబా గుడి వద్ద ఏప్రిల్ 1 వ తేది ఉదయం 9:00 గం.ల నుండి 2 వ తేది ఉదయం 8:00 గం.ల వరకు దారి మళ్ళించడం జరుగుతుందని ఎస్.పి తెలిపారు.

**వాహనాల దారి మళ్లింపు వివరాలు:**
కడప నుండి తిరుపతి వైపు వెళ్లే వాహనాలు కడప నగరం అలంఖాన్ పల్లి ఇర్కాన్ జంక్షన్ నుండి ఊటుకూరు సర్కిల్, రాయచోటి మీదుగా తిరుపతి వెళ్ళాలి.
తిరుపతి నుండి కడప వైపు వచ్చే భారీ వాహనాలు, రవాణా వాహనాలు రాయచోటి మీదుగా కడపకు చేరుకోవాలి.




రాజంపేట వైపు నుండి కడప వెళ్లే భారీ వాహనాలను రాయచోటి మీదుగా దారి మళ్లింపు. రాజంపేట వైపు నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు సాలాబాద్ నుండి ఇబ్రహీం పేట, మాధవరం మీదుగా పంపబడును.

**18 చోట్ల పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు:**
శ్రీ సీతారామ కళ్యాణానికి రాజంపేట వైపు నుండి వచ్చే భక్తులు టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలను సాలాబాద్ సమీపంలో 5 చోట్ల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో క్రమపద్ధతిలో నిలపాలి. కల్యాణ వేదిక నుండి కడప మార్గంలో 13 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.
కడప రహదారి వైపు పార్కింగ్ ప్రదేశాల వివరాలు:
కడప వైపు నుండి ఒంటిమిట్ట వచ్చే భక్తుల కొరకు 13 ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడమైనది.
ఫోర్‌వీలర్స్ కు జనరల్ పార్కింగ్ --చలమయ్య యాదవ్ సైట్..మాధవరం 1 (హెచ్ పి పెట్రోల్ బంక్ తూర్పు వైపున)
2.త్రీ వీలర్స్ కు పార్కింగ్ -కనకదుర్గ కళ్యాణ మండపంకు పడమటి వైపున ..మాధవరం1
3. కార్ పార్కింగ్ --కనకదుర్గ కళ్యాణ మండపం తూర్పు వైపున ...మాధవరం 1
4. కార్ పార్కింగ్-- సన్నీ ఫుడ్ కోర్ట్ ఫ్యామిలి ధాబా తూర్పు వైపు
5. కార్ పార్కింగ్ -- సన్నీ ఫుడ్ కోర్ట్ ఫ్యామిలి ధాబా పడమటి వైపు
6.కార్లు, ట్రాక్టర్ లు, లారీ ల పార్కింగ్ --- ఫోర్ వీలర్లకు సన్నీ ఫుడ్ కోర్ట్ నుండి పడమటి వైపు
సాయిబాబా గుడి, ఉప్పరపల్లి గ్రామం((ట్రాఫిక్ మళ్లింపు ప్రదేశం)
7.కార్ పార్కింగ్--- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , కొత్త మాధవరం(ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఎదురుగా)
8. ఆర్.టి.సి బస్సుల పార్కింగ్ శ్రీ షిర్డీ సాయి డిగ్రీ కాలేజి, ఓబుల్ రెడ్డి వాటర్ ప్లాంట్/ స్ప్రెసెస్ బోర్డు మధ్యలో
9. ఫ్రీ బస్సులు, వి.ఐ.పి కార్ పార్కింగ్ --- శ్రీ షిర్డీ సాయి డిగ్రీ కాలేజి, రాయలసీమ హోటల్ (వి.వి.ఐ.పి & వి.ఐ.పి ఎంట్రెన్సు ఆర్చి ఎదురుగా)
10. పోలీసు వాహనాల పార్కింగ్ ---ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ & మయూర హోటల్ మరియు వెనుక వైపు
11. ఇతర శాఖల వాహనాల పార్కింగ్ --- ఈద్గా పక్కన, ఒంటిమిట్ట (కార్ పార్కింగ్)
12. టి.టి.డి వాహనాల పార్కింగ్ ---కళ్యాణ వేదిక ప్రధాన ప్రవేశం ఆర్చ్ వద్ద ఉన్న సత్రం వద్ద
13. టూ వీలర్, కార్ పార్కింగ్ కళ్యాణ రామ టౌన్ ఒష్ట్రఉజూ & బ్రిడ్జి ప్రక్కన, దర్జిపల్లి రోడ్, కొత్త పల్లి గ్రామ సమీపంలోరాజంపేట రహదారి వైపు పార్కింగ్ ప్రదేశాల వివరాలు:
1.ఆర్.టి.సి బస్సు పార్కింగ్ -సాలాబాద్ క్రాస్ వద్ద
2.ఫోర్ వీలర్ , టూ వీలర్ పార్కింగ్---మదరసా, మలకాటి పల్లి గ్రామం.
3.ఫోర్ వీలర్, టూ వీలర్ పార్కింగ్---మలకాటి పల్లి గ్రామం వద్ద.
4.వి.ఐ.పి కార్ పార్కింగ్ -బి.సి బాయ్స్ హాస్టల్, ఒంటిమిట్ట టౌన్
5.వి.ఐ.పి కార్ పార్కింగ్ -- దుర్గమ్మ గుడి ముందు వైపు, ఒంటిమిట్ట టౌన్.

# ఈ గుంతను పూడ్చండి సారూ..



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, మార్చి 30 ;**
మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణంలోని అంకాలమ్మ గుడికి వెళ్ళే దారిలో పంచాయతీ వారి నిర్లక్ష్యం వల్ల.. డ్రైనేజీ కోసం దారిలో గుంత తీసి దాన్ని పూడ్చటం మర్చిపోయిన దృశ్యం ఇక్కడ మనకు కన్పిస్తుంది. దీని ద్వారా వాహనదారులు ఈ గుంతలో ఇరుక్కుపోయి అనేకసార్లు ఇబ్బందులు పడిన దృశ్యాలు చాలానే ఉన్నాయి. కావున దయచేసి పంచాయతీ అధికారులు ఈ గుంతను పూడ్చాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న.

## ఏపీ వడ్డెర కార్పొరేషన్ టీం మరియు కులబంధువులు







**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 30;**
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ గళం అధినేత నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వడ్డెర్లకు 15% క్వారీలో రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా.. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు అనుగ్రహించి ఇంకా ప్రజలకు సేవ చేసే బలాన్ని చేకూర్చాలని.. ఆ భగవంతున్ని కోరారు. వారిలో ఏపీ వడ్డెర కార్పొరేషన్ మల్లెల ఈశ్వర్, అనంతపురం జిల్లా ఉమ్మడి గ్రంథాలయం ఛైర్మన్ వడ్డే వెంకట్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తదితరులు ఉన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూతన చలివేంద్రం ఏర్పాటు





**జనసముద్రంన్యూస్, దుర్గి, మార్చి 30;**
జనసేన పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లోని వినుకొండ రోడ్డు కి వెళ్ళేదారిలో దుర్గి మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో వేసవికాలం వస్తున్న నేపథ్యంలో ప్రయాణీకుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

# పి4 కార్యక్రమం లో పాల్గొన్న పంగులూరి అంజయ్య







**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 30;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో సోమవారం జరిగిన పి4 కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు పలువురు అధికారులు, డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రామయ్య సన్నిధిలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 30:**
ఒంటిమిట్ట కోదండ రామయ్య సన్నిధిలో సోమవారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధా,మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ మేయర్ సురేష్ బాబు ఉన్నారు వారికిఆలయ మర్యాదలతో టీటీడీ అధికారులు పేద పండితులు స్వాగతం పలికారు. అంతరాలయంలో సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
దర్శనానంతరం రంగమండపంలో వారికి టి టి డి అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మేకపాటి నందకిషోర్ రెడ్డిభారీగా వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు

# గదబపాలెం పంచాయతీలో ఎంపీడీఓ చేతుల మీదుగా గృహ ప్రారంభోత్సవం.



**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.మార్చితేది30**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం గదబపాలెం గ్రామ పంచాయతీలో నూతన గృహ ప్రారంభోత్సవం కార్యక్రమం శుభప్రదంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం జరగడం విశేషంగా నిలిచింది.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.డి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని గృహాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హౌసింగ్ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నివాస సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని ఆయన తెలిపారు.ఎంపీటీసీ బిడిజానా అప్పారావు, సర్పంచ్ ఉల్లి నరసమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త గృహం ప్రారంభం కావడంతో లబ్ధిదారుల కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

# సీతానాగులవరం ముస్లిం స్మశాన వాటిక యథావిధిగా కొనసాగించాలి:డా. షేక్ మహబూబ్ వలి







**మార్కాపురం మార్చి 30 (జన సముద్రం న్యూస్)**
తర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామంలోని ముస్లింస్మశానవాటికనుయథావిధిగాకొనసాగించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి కోరారు.
ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయ సునీతకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.
గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం సర్వే నంబర్ 22/3లో 13 సెంట్ల భూమిని ముస్లిం స్మశాన వాటికగా కేటాయించగా, ఇప్పటికే అక్కడ సమాధులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల కొంతమంది ఆ స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించాలనే ఉద్దేశంతో శుభ్రపరిచినట్లు తెలిసిందన్నారు.
ఈ నేపథ్యంలో గ్రామాన్ని సందర్శించిన డా. మహబూబ్ వలి, స్థానికులతో మాట్లాడగా అది ముస్లిం స్మశాన వాటికగానే ఉన్నట్లు వారు స్పష్టం చేసినట్లు తెలిపారు.
కాబట్టి ఆ స్థలాన్ని యథాతథంగా కొనసాగించడంతో పాటు ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులను కోరారు.
భవిష్యత్తులో సీతానాగులవరం గ్రామం మార్కాపురం మున్సిపాలిటీలో విలీనం కానున్న నేపథ్యంలో ముస్లిం సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి వేరే స్థలం ఇప్పటికే కేటాయించబడిందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు..

# ఒంటిమిట్ట కోదండ రామునిబ్రహ్మోత్సవాలు రాష్ట్రానికే తలమానికం

**- జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ కు ఘనస్వాగతం పలికిన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, ఒంటిమిట్ట టిడిపి శ్రేణులు**
**- కోదండ రాముని కళ్యాణం నభూతో నభవిష్యత్**





**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మార్చి 30:**
ఒంటిమిట్టబ్రహ్మోత్సవాలురాష్ట్రానికి తలమానికమని, ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం, స్వామి వారి కళ్యాణం రోజున రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులునారాచంద్రబాబునాయుడు విచ్చేస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని క్రమశిక్షణతో ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.
సోమవారం రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్టకి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మరియు కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు సవితమ్మ కు భారీ గజమాలతో సత్కరించి, నియోజవర్గ నాయకులు కార్యకర్తల ఒంటిమిట్ట టిడిపి శ్రేణులుతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు.
అనంతరం ఒంటిమిట్ట రామయ్యను మంత్రివర్యులు సవితమ్మ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసిచమర్తిజగన్మోహన్ రాజు దర్శించుకున్నారు.
అనంతరం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇన్చార్జ్ మంత్రివర్యులు తో కలిసి కళ్యాణ వేదికను పరిశీలించి మరియు రివ్యూ మీటింగ్ కు హాజరై కళ్యాణాన్ని కనీవిని ఎరుగని రీతిలో అందరికీ కనువిందు కలిగేలా నిర్వహించేందుకు వాళ్ళు సూచనలు సలహాలు అందించారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్ర చైతన్య రెడ్డి పలువురు పార్టీ నాయకులు ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుబొబ్బిలి రాయుడు,క్లస్టర్ ఇంచార్జి తుమ్మలగుంట ఈశ్వరయ్య కట్టాసుబ్బరాయుడు సాలాబాద్ నామాల వెంకటయ్య శ్రీహరి బుజ్జిఅధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# .కె.ఆర్.పురం ఐటీడీఏలో ఘనంగా పి4 మొదటి వార్షికోత్సవం స్వర్ణాంధ్ర విజన్ 2047పై ఎమ్మెల్యే స్పష్టీకరణ

## ట్రైకర్ చైర్మన్ బొరగం. శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి





**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 30,**
ఏలూరుజిల్లా,పోలవరంనియోజకవర్గం,కె.ఆర్.పురం ఐటీడీఏలో పి4 (P4) కార్యక్రమం మొదటి వార్షికోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి. బాలరాజు హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, పి4 ద్వారా అమలు అవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు,
ఈ సందర్భంగా పి4 కార్యక్రమంలో విశేషంగా సేవలందించిన మార్గదర్శకులు, గ్రామ స్థాయి సిబ్బందిని ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. వారి సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పని చేయాలని సూచించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ముందంజలో నిలిపే దిశగా కూటమి ప్రభుత్వం "స్వర్ణాంధ్ర విజన్ 2047"ను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ విజన్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం, సంతోషకర జీవనం కల్పించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు, పేదరిక నిర్మూలన, విద్యా ప్రమాణాల పెంపు, వ్యవసాయాభివృద్ధి, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకొని పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు, ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, పి4 కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అవసరాలను అర్థం చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వల్ల సమాజంలో సానుకూల మార్పులు వస్తున్నాయని తెలిపారు, ఇకపై కూడా ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని, పారదర్శకంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలనుమెరుగుపరుచుకోవాలని సూచించారు,
ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి, ఐటీడీఏ పీవో రాముల నాయక్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, బీజేపీ ఎస్టీ మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, పి4 సీవీఏపీ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు, పలువురు ఎంపీడీవోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.
సోమవారం గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం మానికొండ గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు నాదెళ్ల పద్మావతి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) పథకం కింద నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి గృహాన్ని ప్రారంభోత్సవం చేశారు .
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సురక్షితమైన, సౌకర్యవంతమైన సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పీఎంఏవై పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గృహసౌకర్యం కల్పించడం జరుగుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే నిర్మాణ నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి, ప్రభుత్వ పథకాలపై అవగాహనకలిగివాటినిపూర్తిగావినియోగించుకోవాలని సూచించారు. ఇంకా గ్రామంలోని ఇతర అర్హులైన కుటుంబాలు కూడా ప్రభుత్వ హౌసింగ్ పథకాల ద్వారా లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, ఎంపీడీఓ సత్య కుమార్, ఎమ్మార్వో విమలాకుమారి, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, మానికొండ గ్రామ టిడిపి అధ్యక్షులు యడ్లపల్లి సాయిబాబు, షేక్ అజీజ్, షేక్ ఫిరోజ్, కుందేటి చంద్రశేఖర్, అరికట్ల రవికుమార్, బెజవాడ నాగేశ్వరరావు, తుమ్మల లత, దాసరి రవళి, పొట్లూరి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం కూల్చివేస్తం:దొడ్డవరం ఆదివాసీ మహిళలు

**జిల్లా ఇంచార్జి జనసముద్రంన్యూస్ మార్చి తేది 30**

అల్లూరి జిల్లా కొయ్యురు దొడ్డవరంలో కమ్యూనిటీ హాలుకు వెళ్ళె దారికి అడ్డంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం కూల్చివేస్తామని దొడ్డవరం ఆదివాసీ మహిళలు కొయ్యూరు తహాశీల్ధార్,ఎంపీడీఓ, ఎస్ఐ ఆఫ్ పోలీస్ ముందర తెలిపారు.మండలంలో గల మర్రివాడ పంచాయతీ, దొడ్డవరం గ్రామంలో గల కమ్యూనిటీ హాలు కు వెళ్లె దారికి అడ్డంగా గ్రామంలో నివశిస్తున్న గిరిజనేతరుడైనా తంటెపురెడ్డి వీర్రాజు, గిరిజనరాలు అయినా సాగెని సంధ్యరాణి ఇరువురు భార్యభర్తలు కలిసి గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు వెళ్లె దారికి అడ్డంగా శాశ్వతంగా ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే గ్రామస్తులు అడ్డుకున్నారు.దాంతో సాగెని సంధ్యరాణి గిరిజనరాలునని, తనకు దొడ్డవరంలో ఇంటి స్థలం కేటాయించాలని కలెక్టర్ ని గ్రీవెన్స్ లో కోరగా, కొయ్యూరు తహాశీల్ధార్ ఒక సెంట్ స్థలం కేటాయించి, పంచాయతీ కార్యవర్గం అనుమతితో రేకుల షెడ్డు కట్టుకోవాలని ఎండార్స్మెంట్ ఇవ్వగా,



పంచాయితీ అమోదం గానీ, గ్రామసభ అమోదం కానీ లేకుండా యదావిధిగా కమ్యూనిటీ హాల్ కు అడ్డంగా శాశ్వతంగా ఇంటి నిర్మాణం చేపట్టగా గ్రామస్తులు కూడా పాడేరు గ్రీవెన్స్ లో పిర్యాదు చేయగా ఆ నిర్మాణాన్ని ఆపాలని కొయ్యూరు ఎంపీడీఓకు ఆదేశించారు. దాంతో కొయ్యూరు తహసీల్దార్, ఆర్ఐ, విఆర్వో,పంచాయితీ కార్యదర్శి ఇరువర్గాల గ్రామ పెద్దలు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకుల ఆధ్వర్యంలో రాజీ కుదిర్చి సాగెని సంధ్యా రాణికి సెంట్ స్థలం కేటాయిస్తూ తీర్మానం చేసారు.ఆ సెంట్ స్థలం లో రేకుల షెడ్డు వేసుకోవాలని సూచించారు.దాంతో తంటెపురెడ్డి వీర్రాజు, సాగెని సంధ్యరాణి కొయ్యూరుకు చెందిన గిరిజనేతర తెదేపా నాయకులు పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని కలవడంతో ఆమె సలహా మేరకు తిరిగి యదావిధిగా కమ్యూనిటీ హాల్ కు అడ్డంగా ఇంటి నిర్మాణం మొదలుపెట్టారు. దాంతో దొడ్డవరం మహిళలు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నేతలతో కలిసి కొయ్యూరు తహాశీల్ధార్, ఎంపీడీఓ, ఎస్ఐ ఆఫ్ పోలీస్ లను కలిసి అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణం కూల్చివేయాలని లేదంటే మేమే కూల్చివేస్తామని మహిళలు తెలిపారు.గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు మొట్టడం రాజబాబు,నర్సి పాపారావు,బూరుగుల వెంకటరావు,కొయ్యూరు మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణతదితరులుఅధికారులకుసూచించారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# వేలేరుపాడు మండలం లో నాలుగు పూరిల్లు దగ్ధం...!







**వేలేరుపాడు, ది. 30 మార్చి 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో నాలుగు పూరిల్లు దగ్ధమైన సంఘటన వేలేరుపాడు మండలం చిగురుమామిడిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఎవరు లేని సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో చంద్రుగొండ నర్సింహులు ఇంట్లో ముందుగా మంటలు చెలరేగాయి.
గ్రామస్థులు మంటలు అదుపు చేసే లోపే మిగిలిన రవి, సింగబాబు, శ్రీను ఇంటికి నిప్పు అంటుకుంది. అనంతరం గ్యాస్ సిలిండర్లు పేలాయి.దీంతో ఇంట్లోని సామాగ్రి, బట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. బంగారం సైతం కరిగిపోయింది. గ్రామస్థులు కృషి చేసి మంటల్ని అదుపులోకి తెచ్చారు. వీరు మిర్చి రైతులు కావడంతో పంట అమ్మిన డబ్బులు కాలిపోవడంతో లబోధిభో అంటున్నారు. ఆస్థి నష్టం లక్షల్లో జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ చిన్న వెంకన్న హుండీ లెక్కింపు.

## భారీగా శ్రీవారి ఆదాయం రూ. 2.02 కోట్లు.

**జన సముద్రం న్యూస్ ,మార్చి 30**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను సోమవారం తెరిచి లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ.2,02,77,293/- బంగారం 0.195 గ్రాములు, వెండి 2.124 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.500 (2 నోట్లు) రూ 1000 (4 నోటు) చెల్లని రూ. 6,000/- నోట్లతో పాటు 13 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో యర్రం శెట్టి .భద్రాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎం .మంజుల దేవి, ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది ఎస్సై టి సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.



స్కానర్ ద్వారా తనఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది.



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.2.08 లక్షలు.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన ఐ.యస్ జగన్నాధపురం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయాన్ని తెరిచి లెక్కించగా గడిచిన 56 రోజులకు రూ.2,08,557/- వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు.

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి హుండీ ఆదాయం రూ.97 వేలు.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన తూర్పు యడవల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి హుండీ ఆదాయాన్ని తెరిచి లెక్కించగా గడిచిన 102 రోజులకు రూ.97,105/-వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు.

# గిరిజన రైతులకు సబ్సిడీపై మినీ ట్రాక్టర్లు, చాపల వలల పంపిణీ

## ట్రైకర్ చైర్మన్ బొరగం.శ్రీనివాస్, డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి, కూటమి నాయకులు సోంబాబు



**జనసముద్రం న్యూస్ ,మార్చి 30,**
**కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, గిరిజన రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి. బాలరాజు అన్నారు, సోమవారం ఐటీడీఏలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీపై మినీ ట్రాక్టర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, తన చేతుల మీదుగా అందజేశారు, అనంతరం గిరిజనులకు సబ్సిడీపై చాపల వలలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పరికరాల వినియోగం ద్వారా దిగుబడులు పెరుగుతాయని, గిరిజన రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రైతుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు,
ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం.శ్రీనివాస్, డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి, పీవో రాములు నాయక్, వ్యవసాయ శాఖ ఏడీ బుజ్జిబాబు, అగ్రికల్చర్ ఏవోలు, కూటమి నాయకులు సోంబాబు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణతో పాటు ఇతర కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.





# శ్రీరామనవమి సందర్భంగా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం

**రైల్వే కోడూరు,జనసముద్రం న్యూస్ మార్చి 30**




ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని రాళ్లచెరువు పల్లె రోడ్డు అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు నిత్య అన్నదాతలగా మొదటి పేరు నమోదు కాబడిన ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం 29.03.2026-30.03.2026 రెండు రోజులు శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక అన్నదానం జరిపించి ఎన్నో రకాలు శాఖాహార భోజనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఎంతోమంది ఆకలి తీర్చిన ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దినాభివృద్ధి చెందాలని ముక్కోటి దేవతలు ఆశీస్సులు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి జీవిత కాలమంత ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు
ఇలాగే శాశ్వత నిత్య అన్నదాతలుగా నమోదు కాగలుచుకున్న వారు స్వయంగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను వీక్షించి నిత్య అన్నదాతలుగా నమోదుకు అవకాశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని అలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజుల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా క్రింది ఫోన్ నెంబర్లను తెలుపుతున్నారు
9703105755,9030068619,7382868619,8501005384,9440883354,7386101853,7893603901,8919311024.

# చింతలపూడి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గెలుపొందిన లాయర్ కల్లేపల్లి సూరయ్య.




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 30**

చింతలపూడి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన ఎన్నికలలో ఒక్క ఓటు తేడాతో లాయర్ కాకర్ల మాణిక్యాలరావు మీద లాయర్ కల్లేపల్లి సూరయ్య ఒక్క ఓటుతో ప్రెసిడెంట్ గా విజయం సాధించారు.
అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్ గా లాయర్ అ ఫణిదీప్ రెండు ఓట్ల తేడాతో గెలుపొందారు మరియు జనరల్ సెక్రటరీగా లాయర్ పింగుల డేవిడ్ లాయర్ గుర్రం భాస్కరరావు మీద సాధించారు.
అదేవిధంగా సెక్రటరీగా లాయర్ మేడంకి సర్వేశ్ విజయం సాధించారు.
అలాగే ట్రెజరర్ గా లాయర్ దుర్గ భవాని విజయం సాధించారు.
ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గా గెలిచిన లాయర్ సూరయ్య మాట్లాడుతూ...
చింతలపూడి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా నన్ను ఎన్నుకున్నందుకు తోటి లాయర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
అలాగే చింతలపూడి బార్ అసోసియేషన్ లో ఉన్న సమస్యలను జిల్లా మరియు రాష్ట్రస్థాయి బార్ కౌన్సిల్లో చర్చించి సమస్యలను అధిగమిస్తానని ఆయన తెలిపారు.
అదేవిధంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సహకారంతో చింతలపూడి కి ఒక్క నెల రోజుల్లోనే అదనపు మెజిస్ట్రేట్ కోర్టుని మంజూరు చేయిస్తానని అలాగే ప్రారంభోత్సవం కూడా చేపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# బాపు విద్యానికేతన్ విద్యార్థులకు అభినందన పత్రాలు అందించినా స్కూల్ యాజమాన్యం

## ఆకట్టుకున్న విద్యార్థుల కళారూపాల ప్రదర్శన

**జనసముద్రం న్యూస్,ప్రహ్లాద పురం,విశాఖపట్నం,మార్చి31,**



బాపు విద్యానికేతన్ పాఠశాల స్నాతకోత్సవ దినోత్సవానీ నిర్వహించారు,, పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆటల్లోనూ, విద్యలోనూ, వినోదం లోనూ, విజ్ఞానం లోనూ ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు అభినందన పత్రాలను జ్ఞాపీకలనుపురస్కారాలనుబహుకరించివారినిఅభినందించారు,,
ఈ కార్యక్రమం సందర్భముగా జిల్లా స్థాయిలో ను రాష్ట్ర స్థాయిలోని అబాకస్ లో ప్రతిభ చూపిన కొయ్యన జితిన్ కు ప్రత్యేక బహుమతిని అందజేసి అభినందించారు,,ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి తాము ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటామని చెప్పారు,,ఈ సందర్భముగా విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాల ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి,,

# పేదలకు భూములు, ఇళ్లు ఇవ్వాలి : పలివెల డిమాండ్



**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 30/జనసముద్రం న్యూస్ :**

రాష్ట్రంలోని నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ప్రభుత్వాన్ని సోమవారం డిమాండ్ చేశారు. బంజర, సీలింగ్, లంక భూములను వెంటనే సర్వే చేసి భూమిలేని పేదలకు సాగు కోసం పంపిణీ చేయాలని, సొంత ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం గృహాలను నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పింఛన్లు సకాలంలో అందేలా చూడాలని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా వీరబాబు హెచ్చరించారు.

# రఘుదేవపురంలో పశువైద్య శిబిరం - లేగదూడల ప్రదర్శన





**తూర్పుగోదావరి/సీతానగరం/**
**మార్చి 30/జనసముద్రం న్యూస్ :**

రాజానగరం ఏఎంసి ఆధ్వర్యంలో సోమవారం రఘుదేవపురం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం మరియు లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బొడ్డు వెంకటరమణ చౌదరి, ఏఎంసి చైర్మన్ తనకాల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొత్తం 72 పశువులకు జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలోని వైద్యుల బృందం ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ వీర్య నాళికల ద్వారా జన్మించిన లేగదూడలకు 'అందాల పోటీలు' నిర్వహించారు. విజేతలకు స్టీల్ క్యాన్లు, మినరల్ మిక్చర్, సాల్ట్ బ్లాక్స్ మరియు మల్టీ విటమిన్ సిరప్‌లను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మెంబర్ రమణమ్మ, కోరుకొండ ఏడి డాక్టర్ ప్రభావతి, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ వనిత, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ సునీల్ గాంధీ, పశుసంవర్ధక సహాయకులు, గోపాల మిత్రలు, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అయ్యగారి దేవస్థానం

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ మార్చి30 ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అన్యాయాలకు ,అక్రమాలకు తావు లేకుండా పోతుంది.మన రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు ఉన్న ఈ దేవాలయంలోనే ఇంత అవకతవకలకు దారి తీయటంపై ఇక్కడ గ్రామస్తులకు ఈ దేవాలయానికి వచ్చే భక్తులకు తెలియటం లేదు, ఈ దేవాలయంలో అవకతవకల గురించి చూస్తే 2020 జూలైలో 1100 కిలోల నెయ్యి మాయం, నెయ్యి కుంభకోణం విచారణను ఆర్ జె సి భ్రమరాంబ ప్రారంభించి ముగించి ఆ కుంభకోణానికి కారణం అయిన వ్యక్తి ఇప్పుడు సూపర్నెంట్ అయ్యాడు. ఆ తరువాత 2020 సెప్టెంబర్ 9, 10 ,11 తేదీల్లో ఏలూరు ఏసీబీ డిఎస్పి సింగలూరి వెంకటేశ్వరరావు ఈ దేవాలయంలో అన్ని విభాగాల్లో శోధాలు చేసి అనేక అవకతవకలను గుర్తించడం జరిగింది. వారు వార్తాపత్రికల ద్వారాను , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారాను ఏసీబీ అధికారులు గ్రామస్తులకు వేలాదిమంది భక్తులకు వెల్లడించడం జరిగింది. 2020 నవంబర్ నెలలో ఈ దేవాలయం ప్రసాదం టెండర్ల విషయంలో వివాదాస్పదం జరిగింది. 2021 జనవరి నెలలో ఈ దేవాలయం షాపుల లీజు విషయంలో అవకతవకలు జరిగాయి. 2023 ఈ దేవాలయంలోటికెట్లు "రీ ప్రింటింగ్ స్కాం"జరిగింది. 2023 మే నెలలో ద్వారకాతిరుమల నుండి పది నెలల క్రితం విజయవాడ దేవాలయానికి ట్రాన్ఫర్ పై వెళ్లిన ఉద్యోగి అక్రమాలపై ఏసీబీ దాడులతో వెలుగులోనికి సూపర్నెంట్ అరెస్ట్ అవ్వడం జరిగింది.2023 జూలై లో ఈ దేవాలయం మరో ఉద్యోగి శ్రీ స్వామివారి నిత్యార్జిత కళ్యాణల కట్న కానుకలను కొట్టివేయడం జరిగింది. 2023 ఆగస్టు నెలలో దేవాలయం ఆలయ ప్రోటోకాల్ వివాదం సూపర్నెంట్ పై ట్రస్ట్ బోర్డ్ మెంబర్ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.2023 నవంబర్ లో దేవాలయంలో శ్రీ స్వామివారికి ప్రసాదాల తయారీలో వినియోగించవలసిన సరుకులో జరిగిన అవకతవకలు జరిగాయని ఒక ఉద్యోగిని సస్పెన్షన్ చేయడం జరిగింది. 2025 సెప్టెంబర్ నెలలో దేవాలయంలో డబ్బులు తీసుకుని టికెట్లు లేకుండా ఏడు గదులు అద్దెకిచ్చిన సిబ్బంది.2025 సెప్టెంబర్ 15న ఈ దేవాలయంలో దేవస్థానం ఉద్యోగి చేతివాటం షాపు పాటదారుడి నుండి డబ్బులు వసూలు చేసి లీజు సొమ్ము స్వాహా చేయటం జరిగింది.2026 మార్చి నెలలో ఈ దేవాలయంలో 200 రూపాయల నకిలీ దర్శనం టికెట్లు కుంభకోణం జరిగింది.దేవాలయంలో ఎంత దారుణాలు అక్రమాలు జరుగుతున్న కార్యనిర్వాహణ అధికారి తన దిగువ అధికారులను ఏమీ చేయలేకపోవటం మరియు వంశపారపర్య ధర్మకర్తలు,దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఈ ఆలయంలో జరిగే అన్యాయాలనుఅక్రమాలనుఏమి చేయలేకపోవటంపై గ్రామస్తులు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ దేవాలయంలో ఎన్ని అక్రమాలు జరిగినా చక్రం తిప్పే రింగ్ మాస్టర్ ఉండగా ఇక్కడ జరిగే అన్యాయాలకు అక్రమాలను చేసే ఉద్యోగులకు ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ఉండగా వారికి ఏమిటని గ్రామస్తులు ,భక్తులు చెవులు నలుపుకుంటున్నారు, ఏదేమైనా స్వామివారిని శాసించే స్థాయి ఆయనకు ఉందని కొంతమంది రిటైర్మెంట్ ఉద్యోగులు గ్రామస్తులు, భక్తులు అంటున్నారు మరిన్ని వార్తలతో

**మీ జన సముద్రంలో.......**

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

## ఏప్రిల్ 1న బ్లాక్డేను విజయవంతం చేయండి. కార్మిక సంఘాల డిమాండ్



**మహబూబాబాద్ ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 30**

మహబూబాబాద్ జిల్లా లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1న కార్మిక సంఘాలు తలపెట్టిన బ్లాక్ డేను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు హలవత్ లింగన్న బిల్లా కంటి సూరి లు పిలుపునిచ్చారు.

సోమవారం మహబూబాద్ పట్టణంలోని పెరుమళ్ళ జగన్నాథం సిఐటియు కార్యాలయంలో ఐక్య కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు చేయబోమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు

ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న పూజారి లచ్చయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి

## డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళికేరి





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 30**

మహబూబాబాద్ జిల్లా,హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇళ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సిబ్బంది శిక్షణ, డేటా సేకరణ విధానాలు వంటి అంశాలపై కలెక్టర్లకు సూచనలు అందించారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇళ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, గణన చేయాలని తెలిపారు.

యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా పరిధిలో సెన్సస్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇప్పటికే శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సి.పిఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పై వసంతాల అపూర్వ కలయిక

**జనసముద్రం న్యూస్ మార్చి 30: డిండి :**







నల్లగొండ జిల్లా గుండపల్లి డిండి మండల కేంద్రంలోని నవచైతన్య ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1995 - 96 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు డిండిలోని ఈజే ఫంక్షన్ హాల్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాడు విద్యాబుద్ధులునేర్పినగురువులు ప్రధానోపాధ్యాయుడు శ్రీరామదాసు మధుసూదనాచారి,ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్,గోవర్ధన్ రావు,జంగయ్య,విష్ణువర్ధన్ చారి,జ్యోతి స్కూల్ టీచర్ గుజ్జ దామోదర్ రెడ్డి లు విద్యార్థులచే సాదరంగా ఆహ్వానించబడ్డారు.ఈ సందర్భంగా గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికలను అందజేశారు.వీరితోపాటు పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్,ఆయాగా సేవలందించిన మహేశ్వరం యాదగిరి చారి,దొడ్ల ఎల్లమ్మ లను ఘనంగా సన్మానించడం జరిగింది.30 వసంతాల అపూర్వ కలయిక సందర్భంగా గురువులు,విద్యార్థులు తమ పూర్వ జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.తమ యొక్క యోగక్షేమాలలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు.అకాల మరణం పొందిన అలనాటి ఉపాధ్యాయులు,విద్యార్థులను ఈ సందర్భంలో స్మరించుకొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఆర్ మధుసూదనాచారి మాట్లాడుతూ 30 ఏళ్ల తర్వాత గురువులు, విద్యార్థులు ఒకేచోట కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.పాఠశాలలో ఈ పదవ తరగతి బ్యాచ్లో 25 మంది విద్యార్థులు అభ్యసించినట్లు తెలిపారు. వీరిలో ముగ్గురు అకాల మరణం పొందగా 22 మంది విద్యార్థులకు గాను ఈ కార్యక్రమానికి నలుగురు స్త్రీలు,పదిహేడు మంది పురుషులు హాజరు కావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.మమత అనే విద్యార్థిని విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.తమ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులుగా,ప్రైవేట్ రంగాల్లో, వ్యాపారస్తులుగా స్థిరపడ్డారని హుందాగా చెప్పుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముచ్చర్ల విజయ్,కాసుల సురేష్ చారి(బిహెచ్ఇఎల్),ఎలకుర్తి సంతోష్,జగత్ రెడ్డి,కాయితి కరుణాకర్ రెడ్డి,కొత్త విజయ్,నర్మదా,కాయితి కవిత,అరుణ,గాదె కవిత, మాడిశెట్టి సత్యం(ఎస్ఐ),నవీన్ రెడ్డి,నూకం శ్రీను,యాదగిరి,వెంకటేష్,నాగేశ్వరరావు,లక్ష్మీపతి,వావిళ్ళ తిరుపతి,బికుమాండ్ల రాజేందర్,జమ్ము సురేష్,ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఏప్రిల్ 15 వరకు జరుగనున్న చెన్నకేశవ స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మార్చి 30**

మాచర్ల పట్టణంలో వేంచేసి యున్న శ్రీ చెన్నకేశవస్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు మార్చి 31 నుండి ఏప్రిల్ 15తేదీవరకు జరుగుతాయని ఆలయకమిటీ నిర్వాహకులు తెలిపారు.

# పిజిఆర్ఎస్ కు ఐదు అర్జీలు

**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 30/జనసముద్రం న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఐదు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం చినకొండేపూడి - చీపురుపల్లి గ్రామాల మధ్య ఆక్రమణకు గురైన బాటను సర్వే చేసి పునరుద్ధరించాలని కోసూరి ఫణీందర్ రాజు కోరారు. తమ ఇంటి సరిహద్దుల ఆక్రమణపై చినకొండేపూడికి చెందిన ముద్దునూరి సతీష్ వర్మ ఫిర్యాదు చేశారు. నిర్మించుకున్న మరుగుదొడ్డికి రావాల్సిన నగదును మంజూరు చేయాలని ఉండేశ్వరపురానికి చెందిన పెంటపాటి నాగలక్ష్మి కోరారు.

కాటవరం, రఘుదేవపురం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ, సీలింగ్ భూములను పేదలకు పంచాలని సనమండ్ర లాజర్విన్నవించారు. రఘుదేవపురంలోని దేవాలయాలు, వాటి భూములు మరియు కౌలు వివరాలను వెల్లడించాలనికొల్లు రాజు అర్జీ సమర్పించారు.

స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని భారతి తెలిపారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

**జనసముద్రం న్యూస్ మార్చి 30 ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి సోమవారం నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామం వాస్తవ్యులు దిగమర్తి తులసి విజయ్ కుమార్ రూ.1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపర్నెంట్ ఐ .వి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్లో 5 గురికి జరిమానా.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 30 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపితూపట్టుబడినఐదుగురిని ఏలూరు ఎక్సైజ్ కోర్టు హాజరుపరచగా. వారికి మేజిస్ట్రేట్ స్పందన ఒక్కొక్కరికి పదివేల రూపాయలు సోమవారం జరిమానా విధించారు .



# మహాజన సభ సమావేశం లో పాల్గొన్న బోయిన చిన్న లింగయ్య

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 30;**

గుంటూరు పట్టణంలోని బ్రాడీపేట లో గల ఎన్టీఆర్ సహకార భవన్ లో సోమవారం జరిగిన మహాజన సభ సమావేశం లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య పాల్గొనటం జరిగింది.

# జర్నలిస్టులు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 30:**

ప్రతి ఒక్క వ్యక్తి, వాహనం నడిపేటప్పుడు, హెల్మెట్ తప్పకుండా ధరించాలని మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, అన్నారు, సోమవారం రోజున జైపూర్ మండల సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో జర్నలిస్టులకు మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, హెల్మెట్లు పంపిణీ చేశారు, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదంలో అనేకమందిమరణిస్తున్నట్టు,రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, జర్నలిస్టులు విధి నిర్వహణలో తప్పకుండా హెల్మెట్లు ధరించాలని ఉన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, చెన్నూరు సిఐ బన్సీలాల్, కోటపల్లి సిఐ కృష్ణ, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం విజయవంతం



**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 30.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రత్యేక అధికారి తాతారావు, పినపాక సర్పంచ్ అలివేలు, తహసీల్దార్ గోపాల కృష్ణ ప్రారంభించారు.ఈ శిబిరంలో మొత్తం 216 మంది రోగులు వైద్య సేవలు పొందగా, అందులో పురుషులు 75 మంది, మహిళలు 141 మంది ఉన్నారు. మొత్తం 28 పరీక్షలు నిర్వహించారు.విభాగాల వారీగా చూస్తే ఆర్థోపెడిక్ విభాగంలో 36 మంది, పిల్లల వైద్య విభాగంలో 8 మంది, కంటి వైద్య విభాగంలో 21 మంది, జనరల్ మెడిసిన్లో 90 మంది, ప్రసూతి & గైనకాలజీ విభాగంలో 61 మంది సేవలు పొందారు.ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని పినపాక మెడికల్ ఆఫీసర్లు దుర్గా భవాని, వేణు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఆర్బీఎస్కే బృందం, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram